తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
1 సెప్టెంబర్ 2026
పేజీలు - 12

# పుణ్యక్షేత్రాలు దర్శించి వస్తుండగా విషాదం

- ఘోర రోడ్డు ప్రమాదంలో కుబీర్ మండలానికి చెందిన నలుగురు మృతి!













**కుబీర్, ఆగస్టు 31, (జనంసాక్షి):** మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుని సంతోషంగా స్వగ్రామానికి తిరిగి వస్తున్న నాలుగు కుటుంబాల్లో అనూహ్య ప్రమాదం పెను విషాదాన్ని నింపింది. ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకే గ్రామానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ హృదయవిదారక సంఘటన నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో శోకసంద్రాన్ని మిగిల్చింది.

ఘటన వివరాల్లోకి వెళ్తే... కుబీర్ మండలం పార్డి (బి) గ్రామానికి చెందిన 12 మంది కలిసి సోమవారం మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి జీపులో వెళ్లారు. దర్శనాలు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా, తోటంబ గ్రామ సమీ పంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న జీపు ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘోర ప్రమాదంలో పార్డి (బి) గ్రామానికి చెందిన తూము గౌరబాయి (78), తూము సాయిలు (75), ఆవుల గంగన్న (63) తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జీపు డ్రైవర్ దాగాం తులసిరాం (28)ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే పరిస్థితి విషమించి కన్నుమూశాడు. దీంతో ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య నలుగురుకి చేరింది. వాహనంలో ఉన్న మిగిలిన ప్రయాణికులకు కూడా గాయాలైనట్లు సమాచారం. పుణ్యక్షేత్రాలకు వెళ్లిన తమ వారు మరికొద్ది సేపట్లో ఇంటికి చేరుకుంటారనే తరుణంలోనే ఈ ఘోర ప్రమాద వార్త వినాల్సి రావడంతో పార్డి (బి) గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి.



## కేసముద్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క

**కేసముద్రం, ఆగస్టు 31 (జనం సాక్షి):** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శ్రీకారం చుట్టారు. కేసముద్రంలో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ. 1.90 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఇనుగుర్తి రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల వ్యయంతో భూమిపూజ చేశారు. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో మండల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం మండలంలోని నారాయణపురం గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైన రైతుల భూములకు పట్టా పాస్ పుస్తకాలను మంత్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ,డిసిసి ప్రెసిడెంట్ ఉమ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సమ్మయ్య గౌడ్, అల్లం నాగేశ్వరరావు, రావుల మురళి, అంబటి మహేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆ ఇంటి ఆస్తిలో మాకు వాటా ఉంది!

- 14 ఏళ్లుగా లలిత ఇంట్లోనే ఉంటున్నాం
- మేము లలిత వారసులం
- కోర్టు ఆర్డర్ ను మేము గౌరవిస్తున్నాం
- మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం
- వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటలో లలిత కుటుంబ సభ్యుల విన్నపం



**వరంగల్ ఈస్ట్ , ఆగస్టు 31 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ఎస్ ఆర్ ఆర్ తోటలో గల లొంక లలిత ఇంట్లో తాము 14 సంవత్సరాలుగా ఉంటున్నామని, ఆమె మాకు తల్లి అని, తమకు తెలియకుండా దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న బిక్షపతి పై తగిన చర్యలు తీసుకోవాలని లలిత కూతుర్లు వజ్రమ్మ ,పుష్ప తోపాటు మనుమలు సీనూరీ శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు. ఈ మేరకు వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. తమ తల్లి అయినటువంటి లలిత పేరు మీద 260 గజాల ఇల్లు ఉందని, ఆ ఇంట్లో 14 సంవత్సరాలుగా తాము ఉంటున్నట్లు తెలిపారు. ఆమె మానసిక స్థితి సరిగా లేని సమయంలో ఆమె పేరు మీద ఉన్నటువంటి రిజిస్ట్రేషన్ కాగితాలతో బిక్షపతి తన తల్లి లక్ష్మి పేర రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ విషయంలో లలిత కు చెందిన మిగతా కూతుర్లు వారి కుమారులు ఇది సరైన కాదని పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టి బిక్షపతి వద్ద నుండి ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకున్నారు. తర్వాత లలితకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ లేకుండా బిక్షపతి తల్లి లక్ష్మీ పేర ఉన్నటువంటి డాక్యుమెంట్స్ తో బిక్షపతి తన పేర గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. తాము గత 14 సంవత్సరాలుగా ఇంటిలో ఉండడమే కాకుండా ఇంటికి సంబంధించిన ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లులు మొదలైనవన్నీ తామే కడుతున్నామని లలిత కూతుర్లు, మనువలు పేర్కొన్నారు. ఈ విషయంలో పెద్ద మనుషుల సమక్షంలో గతంలో చేసిన తీర్మానాన్ని బిక్షపతి వ్యతిరేకించాడని అన్నారు. గత పది రోజుల క్రితం ఇల్లు ఖాళీ చేయాలని కోర్టు నుండి ఆర్డర్ తీసుకొచ్చారని తాము కోర్టు ఆర్డర్ గౌరవిస్తూ ఇల్లును ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా పెద్దమనుషులు ఇచ్చిన తీర్మానాన్ని గౌరవిస్తూ దానికి అనుగుణంగా నడుచుకోవాలని, ఆ ఇంటి ఆస్తిలో తమకు కూడా వాటా రావాలనికోరుతున్నారు.

# తాండూరు మండల ప్రజావాణిలో కాంగ్రెస్ నాయకుల వినతి




**తాండూర్, ఆగష్టు 31(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూరు మండల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై స్పందించి, వాటిని వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ప్రధాన డిమాండ్లు - విజ్ఞప్తులు:కొత్త రేషన్ షాప్ ఏర్పాటు: తాండూరు ఐబీ మెయిన్ రోడ్ పరిధిలోని సుభద్ర కాలనీలో రేషన్ షాప్ లేకపోవడంతో స్థానికులు రేషన్ సరుకుల కోసం పట్టణం లోపలికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సుభద్ర కాలనీలో వెంటనే కొత్త రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి.మీ సేవ కేంద్రం మంజూరు: తాండూరు విలేజ్ (గ్రామం) పరిధిలో మీ సేవ కేంద్రం అందుబాటులో లేదు. వివిధ ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, తాండూరు విలేజ్‌లో కొత్త మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలి.భద్రతా చర్యలు - పోలీస్ పెట్రోలింగ్: సుభద్ర కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు వ్యసనాలకు బానిసై రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీలో శాంతిభద్రతలను కాపాడటానికి రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి రక్షణ కల్పించాలి.ప్రజా సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, కాంగ్రెస్ నాయకులు జీధుల వేణు తదితరులు పాల్గొని అధికారులకు ఈ అర్జీలను అందజేశారు.

# అనారోగ్యంతో ఆశా కార్యకర్త కాంతాబాయి మృతి



కుభీర్, ఆగస్టు 31, (జనంసాక్షి): కుభీర్ మండలం సిరిపెల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కాంతాబాయి (41) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిరిపెల్లి గ్రామంలో ఆమె కొంతకాలంగా ఆశా వర్కర్‌గా విశేష సేవలు అందిస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, పేదరిక పరిస్థితుల కారణంగా ఆమె తన విధులను నిర్వర్తిస్తూనే ప్రజలకు సేవలందించారు. అయితే, కొద్దిరోజుల క్రితం ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అక్కడ ఆమె ఆరోగ్య పరిస్థితి ఎంతమాత్రం మెరుగుపడకపోవడంతో, వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు ఆమెను స్వగ్రామమైన సిరిపెల్లికి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. కాంతాబాయి మృతితో సిరిపెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె అంత్యక్రియలకు కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలువురు ఏఎన్ఎంలు, మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు నివాళు లర్పించారు. మృతురాలికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. కాంతాబాయి మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆమె మృతి పట్ల కుభీర్ పీహెచ్‌సీ వైద్యులు విజేష్, మండల ఆశా వర్కర్లు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రైవేటు నర్సు శిరీష మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమ్ర భీమ్రావు డిమాండ్
- శిరీష మృతిపై అనుమానాలు.. ఉన్నతాధికారులతో విచారణ చేపట్టాలి



**జైనూర్,ఆగస్టు31(జనం సాక్షి)** ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష మృతిపై ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని సిర్పూర్ యు మండల,తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమ్రా భీమ్రావు గౌరవ అధ్యక్షుడు పేందూర్ శంకర్,డిమాండ్ చేశారు. లేదంటే,ధర్నా కార్యక్రమంలో చేపడుతామని సూచించారు ,శిరీష మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని, దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాలని కోరారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించడంలో యాజమాన్యాలు, అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు.శిరీష మృతికి గల కారణాలపై ప్రత్యేక బృందంతో లేదా సిట్టింగ్ జడ్జితో,ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టాలి.బాధ్యులెవరైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.మృతురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేసి, ఆర్థిక పరిహారం అందించాలి.ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేసే నర్సులు, పారామెడికల్ సిబ్బంది భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు తురుము దెబ్బ మండల అధ్యక్షుడు కొండ భీమ్రావు గౌరవ అధ్యక్షుడు పెందుర్ శంకర్ ,మాజీ సర్పంచ్ అరక నాగోరావు, ఆత్రం దౌలత్‌రావు, తుడుం దెబ్బ, రాజ్‌గోండు సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

# పల్సి గ్రామంలో విషాదం

## బైక్‌ను ఆవు ఢీకొట్టిన ఘటనలో కరోబారి భోజన్న మృతి



**కుబీర్, ఆగస్టు 31, (జనంసాక్షి):** కుబీర్ మండల పరిధిలోని పల్సి గ్రామానికి చెందిన గ్రామ కరోబారి ఈర్ల భోజన్న (55) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పది రోజుల క్రితం భోజన్న తన ద్విచక్ర వాహనంపై పల్సి గ్రామ సమీపంలో వెళ్తుండగా అకస్మాత్తుగా ఒక ఆవు అడ్డువచ్చింది. దీంతో బైక్ నియంత్రణ కోల్పోయి ఆయన కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, కుటుంబీకులు ఆయనను వెంటనే భైంసా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భోజన్న సోమవారం తుదిశ్వాస విడిచారు. కరోబారి మృతితో పల్సి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# అధికారుల పర్యటనల సమాచారం ఇవ్వడం లేదు






**కుబీర్, ఆగస్టు 31, (జనంసాక్షి):** కుబీర్ మండల అధికారులు గ్రామాల్లో పర్యటించేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించడం లేదని కుబీర్ మండలం పల్సి గ్రామ ఉపసర్పంచ్ అబ్బాయి గజ్జరం ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార లోపం వల్ల గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించలేకపోతున్నామని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ కార్యక్రమాలు, అధికారుల పర్యటనలు, అధికారిక సమావేశాల వివరాలను ముందుగానే ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరుతూ సోమవారం ఆయన ఎంపీడీవోకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఇకనైనా అధికారులు స్పందించి ముందస్తు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.
- బుద్ధారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలం బుద్ధారం గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ప్రతి అర్హత గల కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తోందన్నారు. ఈ స్మార్ట్ కార్డు కేవలం రేషన్ కోసమే కాకుండా గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగపడుతుందని, ఇది ఒక సాంకేతిక విప్లవం లాంటిదన్నారు. రాష్ట్రంలో మీరు ఎక్కడికైనా పనుల నిమిత్తం వెళ్లినా, ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఇది వలస కార్మికులకు, కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బుద్ధారం గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉన్నాయని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, సివిల్ సప్లై అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటి ముందు ఉన్న బైక్కు నిప్పు



**తాండూర్,ఆగష్టు 31(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలం మాదారం టౌన్షిప్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హీరో హోండా బైకు నిప్పంటించారు. టౌన్షిప్కు చెందిన కోడెం సదానందం ఎప్పటిలాగే బైక్ను ఇంటి ముందు పార్క్ చేసి నిద్రపోయారు. సోమవారం ఉదయం బయటకు వచ్చి చూడగా బైక్ పూర్తిగా దగ్ధమై కనిపించింది. ఘటనపై మాదారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సదానందం తెలిపారు

# ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి

## ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకారం
## : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి అని, ఆ తల్లి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్ఆర్ భూమి పూజలో పాల్గొని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్మరావుపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం గ్రామస్తుల చిరకాల కోరిక అని, ముదిరాజ్ సామాజిక వర్గం భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

## :మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ



**చెన్నారావుపేట, ఆగస్టు 31( జనం సాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఫిజికల్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను నిర్వహించారు. చెన్నారావుపేట, నెక్కొండ మండలాలకు చెందిన 20 మంది ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను కేవలం పుస్తక పరిజ్ఞానంగా కాకుండా ప్రయోగాలు, దైనందిన జీవితంలోని ఉదాహరణలు, పరిశీలనల ద్వారా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్లుగా పిన్నింటి బాలాజీ రావు, జోగయ్య పాల్గొని ఫిజికల్ సైన్స్‌లోని ముఖ్యమైన అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థుల స్వయం అభ్యసనం, ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు, అభ్యసన సామర్థ్యాలు, కాన్సెప్ట్ ఆధారిత బోధన, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, ప్రయోగశాల వినియోగం, టి ఎల్ ఎం ల ఉపయోగం, ప్రశ్నాపత్రాల రూపకల్పన, విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్ జోగయ్య వివిధ పాఠశాలల్లో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరును విశ్లేషించారు. కృత్యాధార బోధనల పై పలు సూచనలు చేశారు. అలాగే సూరిపల్లి పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఫిజికల్ సైన్స్‌లోని ముఖ్యమైన కాన్సెప్ట్‌లను ఉదాహరణలతో వివరిస్తూ ఉపాధ్యాయులకు ప్రాక్టికల్‌గా ఉపయోగపడే విధానాలను వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు స్వయంగా ఆలోచించి సమాధానాలు కనుగొనే విధంగా ప్రశ్నలు అడగడం, ప్రయోగాల ద్వారా భావనలను స్పష్టంగా అర్థం చేసుకునేలా చేయడం, పాఠ్య ప్రణాళికకు అనుబంధంగా కఠిన విషయాలను బోధన కొనసాగించడం వంటి అంశాలను వివరించారు. చెన్నారావుపేట ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి స్కూల్ కాంప్లె క్స్ శిక్షణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## రాష్ట్ర సచివాలయం ముట్టడించిన ఉమ్మడి వరంగల్ జిల్లా మాల మహానాడు నేతలు

- ఎస్సీ వర్గీకరణ లో ఇచ్చిన జీవో 99 రద్దు చేయాలి
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహ స్వామి



**ఆత్మకూర్, ఆగస్టు 31 (జనం సాక్షి):** రాష్ట్ర వర్గీకరణతో ఇచ్చిన 99 జీవోను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించి రోస్టర్ విధానంలో సంఖ్య 16 వచ్చే విధంగా సవరించాలని పిలుపునిస్తూ జాతీయ మాల మానాడు పిలుపుమేరకే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎస్సీ వర్గీకరణ లో మాల కులానికి అన్యాయం జరుగుతుందని వర్గీకరణ పేరుతో రాష్ట్రంలోని మాల మాదిగలను విడదీసి రాష్ట్ర ప్రభుత్వం దళితులను అభివృద్ధిలో అనుగదొక్కుతుందని జాతీయ మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి ఆరోపించారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించారు. వర్గీకరణ పేరుతో దళితులకు అన్యాయం చేస్తే ఊరుకోమని దళితులకు రిజర్వేషన్ పెంచాలి కానీ వర్గీకరణ పేరుతో విడదీసి వారికి అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేల ఇండ్లను కూడా ముట్టడించుటంలో వెనుకాడబోమని అవసరం అయితే మాల జాతిలో ఉన్న ఎమ్మెల్యేలందరూ రాజీనామా వెనకాడ పోవద్దని వారి పదవులు కంటే జాతి ముఖ్యమని గుర్తించుకోవాలని తెలిపారు. లేనిచో మాల మంత్రులను తెలంగాణలో అడుగడుగునా నిలదీస్తామని తెలిపారు. మాలాలంతా ఏకమై ఒక తాటికి వస్తాం ప్రభుత్వం అంతు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పసుల లక్ష్మీనారాయణ, వంగేటి ప్రభాకర్, గీసుకొండ మండల అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక అన్ని ఎరువులు అప్ ద్వారా నే

## మండల వ్యవసాయ అధికారి శ్రీజ



**మల్హర్,ఆగష్టు31(జనంసాక్షి)**సెప్టెంబర్ 1వ తారీఖు అనగా రేపటి నుండి సెంట్రల్ యాప్ రానుంది. కనుక రైతులందరూ దీనిని గమనించగలరు. ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ అనే ఆప్ ని ప్లేస్టోర్ నుండి రైతులు డౌన్లోడ్ చేసుకుని, మీ యొక్క పంట వివరాలు నమోదు చేసుకొని, వాటికి సరిపడ యూరియా, కాంప్లెక్స్ కానీ, అన్ని రకాల ఎరువులను ఈ యాప్ ద్వారా బుక్ చేసుకుని తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి బొ ల్లంపల్లి శ్రీజ ఒక ప్రకటనలో రైతులకు తెలుపనైనది అని ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం
### రూ. 5 వేలు, క్వింటాల్ బియ్యం



**చెన్నారావుపేట, ఆగస్టు 31 ( జనం సాక్షి):** మృతురాలి కుటుంబానికి రూ. 5 వేలు, క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్ ఆదేశాల మేరకు మండలంలోని జల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సౌరపు తిరుపతి తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆమె కుటుంబానికి సోమవారం గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ క్వింటాల్ బియ్యంను ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు చెట్టబోయిన రఘుపతి, అంబాల బిక్షపతి, పోలిశెట్టి అశ్విని, కొర్ర సువాలి, చాగంటి స్వప్న, గంధం లావణ్య, చీకటి శిరీష లు కలిసి రూ. 5వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి రాజు, కొర్ర మోహన్, చీకటి నందు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న పిల్లర్ల కూల్చివేత
### వారిపై కేసు నమోదు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 31 (జనం సాక్షి):**తన సొంత జాగాలో నూతనంగా ఇంటి నిర్మాణంలో ఉన్నటువంటి పిల్లర్లను అక్రమంగా ప్రవేశించి కూల్చివేసిన వారిపై ఏజే మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు సముద్రాల స్వామి సోమవారం తెలిపిన వివరాల ప్రకారం. ఉరుసు జాగిరూ సర్వేనెంబర్ 270, 271,272 లోని తన సొంత జాగాలో ఇంటి నిర్మాణం చేస్తుండగా జనవరి 14న అర్ధరాత్రి పూట అక్రమంగా ప్రవేశించి జెసిబి సహాయంతో పిల్లర్లను కూల్చివేయడం జరిగింది. ఈ విషయమై మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు స్వామి తెలిపాడు. అయితే పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో తాను హైకోర్టును ఆశ్రయించగా వారు కేసు నమోదు చేయాలని ఆర్డర్ ఇవ్వడంతో పోలీసులు ఆగస్టు 30వ తారీఖున కేసు నమోదు చేసినట్లు స్వామి పేర్కొన్నాడు. పిల్లర్లు కూల్చేసిన కేసులో గైనేని రాజన్, గైనేని శ్రీనివాస్, గైనేని భూపేష్ లపై కేసు నమోదు చేసినట్లు స్వామి తెలిపాడు.

## సిఎంఆర్ఎఫ్ బాధిత కుటుంబాలకు ఊరట చెక్కులు అందించిన యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, ఆగస్టు 31 (జనం సాక్షి)** దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. వైద్య చికిత్సల సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ విఫల పాలనపై బి ఆర్ ఎస్ పోరుబాట



**ఖానాపూర్ ఆగస్టు 31 (జనం సాక్షి)**అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 1000 రోజులు పరిపాలించినా ఆచరణలో పెట్టకపోవడం వారి విఫల పాలన తీరుపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ అన్ని విభాగాల బాధ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ చేస్తున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెద్ది యాది సభను జయప్రదం చేయండి



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు, అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ సెప్టెంబర్ 2న హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించబడుతున్నదని, నాటి ఉద్యమ సహచరులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు యాది సభలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ పూర్వ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పెద్ది నిర్వహించిన పాత్ర మరువరానిదన్నారు. పోరాటాల పురిటి గడ్డ ఓరుగల్లు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి విస్తరింప చేసిన ఘనత పెద్దికే దక్కుతుందన్నారు. విద్యార్థి ,యువజన, రైతు , ఉద్యోగ - కార్మిక, కుల, ప్రజా సంఘాలను ఐక్యపరచి రాష్ట్రాన్ని సాధించే వరకు అకుంఠిత దీక్షతో కృషి చేశారన్నారు. వారి ఆకస్మిక మృతి ప్రచా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పెద్ది నిబద్ధత కలిగిన నాయకుడని, అనేక కష్టాలను ఆటంకాలను ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మహా నాయకుడన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పోరాటాలలో ముందుండి నడిపిన ఆయన మరణం మనందరిని కలచివేసిందన్నారు.టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో సమన్వయం చేయడంలో పెద్ది కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజల కోసం పోరాడిన నాయకులు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారన్నారు. తెలంగాణ ఆకాంక్ష వేదిక నాయకులు ఎన్ . సూరన్న మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంలో పెద్ది సాహసోపేతమైన పాత్ర నిర్వహించి పెద్దన్నగా నిలిచాడన్నారు. రాష్ట్ర సాధన అనంతరం జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు మాట్లాడుతూ పెద్ది యాది సభలో రాజకీయాలకతీతంగా అన్ని ప్రజా సంఘాల నాయకులు, సహచర ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు డాక్టర్ సాధు రాజేష్ ,జై సింగ్ రాథోడ్ ,జోరిక రమేష్ ,మంద వీరస్వామి, డాక్టర్ సూత్రపు అనిల్ , భిక్షపతి నాయక్ ,డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వలీవుల్లా ఖాద్రీ ,నీలం రాజ్ కిషోర్, డాక్టర్ సురాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

# జిల్లా సంక్షేమ భవనంలో సంచార జాతుల విమోచన దినోత్సవం

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 31(జనంసాక్షి).** జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్ మాట్లాడుతూ, సంచార జాతులు మరియు విముక్త జాతుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సంచార జాతుల ప్రజలు తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతులను చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం మరియు హక్కులు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాల రాజుకుమార్, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదురుకోళ్ల సదానందం, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల అధ్యక్షుడు బాణాల శంకర్, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల ప్రధాన కార్యదర్శి బాణాల నరేష్, వడ్డెర కుల సంఘం శ్రీను, గంగిరెద్దుల కుల సంఘం బిక్షపతి, పంబాల కుల సంఘం సభ్యులు దేవేందర్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు మొగిళి, సరిత, మానస, ప్రతాప్, రత్నాకర్, కుమారస్వామి, నాలుగవ తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల విషయంలో కాంగ్రెస్ విఫలం : కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట, ఆగస్టు31 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ మండలశాఖ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చర్చకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 02 నుండి 08 వరకు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ హామీల విఫలంపై ప్రజల్లోకి తీసుకువెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, పప్పు వెంకట రెడ్డి, చీకుర్తి సుధాకర్, చల్లగురుగుల తిరుపతి, యాదండ్ల రాజయ్య, దంతనపల్లి నరేందర్, అయూబ్, ఇంతేహాస్ భుట్టో, నూనె లింగయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ, కేక్కం జగదీష్, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జియో-ట్యాగింగ్ ఏదీ?.. ఉపాధి డబ్బులేవి?..
# ప్రజావాణిలో అధికారుల నిర్లక్ష్యంపై ఫిర్యాదు!



**(పలిమెల ఆగస్టు 31 జనం సాక్షి)** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల పట్ల అధికారులు చూపిస్తున్న తీవ్ర అలసత్వంపై నిరసన వ్యక్తమవుతోంది. పలిమెల మండలం పంకెన గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి 155 ఇళ్లను మంజూరు చేసినప్పటికీ, ఇళ్లు పూర్తయి గృహప్రవేశాలు జరిగి నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు ఈజిఎస్ డబ్బులు అందడం లేదు. అధికారులు గ్రామ స్థాయికి వచ్చి ఈజిఎస్ జియో-ట్యాగింగ్ ఫోటోలు తీయకపోవడం, సాంకేతిక కారణాల పేరిట ఫైనల్ బిల్లును ఎండి అప్రూవల్ దగ్గర నిలిపివేయడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల అప్పులు తెచ్చి ఇళ్లు కట్టుకున్న పేదలు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా కుంగిపోతున్నారు.
ఈ విషయమై పంకెన గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు పాగె ప్రీతి (భర్త: జితేందర్) సోమవారం జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కి వినతిపత్రం సమర్పించారు. అధికారులు వెంటనే స్పందించి జియో-ట్యాగింగ్ పూర్తి చేసి, రావాల్సిన ఈ జిఎస్ డబ్బులతో పాటు నిలిచిపోయిన ఫైనల్ బిల్లులను విడుదల చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంపీడీఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నల్లబెల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పింగళి రమణ రెడ్డిని రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్ నేతృత్వంలో నాయకులు ఎంపీడీఓను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీఓతో చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడెపాక పోషాలు, కార్యదర్శి రాపర్తి మల్లయ్య, రాపర్తి అనిల్, మార్తా రమేష్, శనిగరం ఐలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వినతుల వెల్లువ..
# సమస్యల పరిష్కారానికి అర్జీలు



**దేవరుప్పుల, ఆగస్టు 31 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించారు. అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో చిన్నమదూరుకు చెందిన నిరుపేద కుటుంబం గౌని సోమ నర్సమ్మకు గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా భర్త అనారోగ్యంతో నిర్మాణం చేపట్టలేకపోయారు. ప్రస్తుతం ఇల్లు శిథిలావస్థలో ఉండటంతో మరోసారి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజావాణిలో అధికారులకు అర్జీ సమర్పించారు. సర్పంచ్ మైదం జోగేశ్వర్ ఆమెకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

# దొంగ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలి

- **14 ఏళ్లుగా లలిత ఇంట్లోనే ఉంటున్నాం**
- **లలిత కుటుంబ సభ్యుల విన్నపం**



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 31 (జనం సాక్షి) :**వరంగల్ నగరంలోని ఎస్ ఆర్ ఆర్ తోటలో గల లొంక లలిత ఇంట్లో తాము 14 సంవత్సరాలుగా ఉంటున్నామని, ఆమె మాకు తల్లి అని, తమకు తెలియకుండా దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న బిక్షపతి పై తగిన చర్యలు తీసుకోవాలని లలిత కూతుర్లు వజ్రమ్మ పుష్ప తోపాటు మనుమలు సీనూరీ శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు. ఈ మేరకు వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. తమ తల్లి అయినటువంటి లలిత పేరు మీద 260 గజాల ఇల్లు ఉందని, ఆ ఇంట్లో 14 సంవత్సరాలుగా తాము ఉంటున్నట్లు తెలిపారు. ఆమె పేరు మీద ఉన్నటువంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేకుండా బిక్షపతి తన తల్లి లక్ష్మి పేర రిజిస్ట్రేషన్ చేయించుకుని తర్వాత తన పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. తాము గత 14 సంవత్సరాలుగా ఇంటిలో ఉండడమే కాకుండా ఇంటికి సంబంధించిన ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లులు మొదలైనవన్నీ తామే కడుతున్నామని లలిత కూతుర్లు, మనువలు పేర్కొన్నారు. ఈ విషయంలో పెద్ద మనుషుల సమక్షంలో గతంలో చేసిన తీర్మానాన్ని బిక్షపతి వ్యతిరేకించాడని అన్నారు. గత పది రోజుల క్రితం ఇల్లు ఖాళీ చేయాలని కోర్టు నుండి ఆర్డర్ తీసుకొచ్చారని తాము కోర్టు ఆర్డర్ గౌరవిస్తూ ఇల్లును ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా పెద్దమనుషులు ఇచ్చిన తీర్మానాన్ని గౌరవిస్తూ దానికి అనుగుణంగా నడుచుకోవాలని, ఆ ఇంటి ఆస్తిలో తమకు కూడా వాటా రావాలని కోరుతున్నారు.

# నిబద్ధతతో పనిచేసి పోలీసు శాఖకు వన్నె తెచ్చారు

### : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### పదవి విరమణ పొందిన పోలీసులకు సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని, ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న చిట్యాల ఎస్సై-2 ఎస్. ఈశ్వరయ్య, గణపురం ఎస్సై-2 ఎన్. సత్యనారాయణ రావు, హెడ్క్వార్టర్స్ ఏఆర్ఎస్ఐ పి. రవికుమార్, ఎస్బీ ఏఎస్ఐ సిహెచ్. కుమారస్వామి, పీసీఆర్ హెడ్ కానిస్టేబుల్ పి. అశోక్ లను ఎస్పీ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసి, సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగిగా విజయవంతంగా విధులు నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది పోలీసు శాఖకు అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, వారి అనుభవాలు పోలీసు శాఖకు విలువైనవని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, భూపాలపల్లి సీఐ శ్రీనివాస్, పోలీసు సంఘం అధ్యక్షుడు నరేష్ తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నల్లబెల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ):** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మాసంపెల్లి వనజ--అఖిల్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ అనేక పథకాలను పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు.



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రఘుపతి రావు, మండల నాయకులు చార్ల శివారెడ్డి,బత్తిని మహేష్, బత్తిని మల్లయ్య, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి) :**జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూ రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని భూములు కొలతలు శాఖ కార్యాలయంలో జిల్లాలోని 70 గ్రామాలలో చేపట్టిన రిసర్వే వివరాలను సాఫ్ట్వేర్ లో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ను 5 దశల్లో చేపట్టిన వివరాలను భూములు, కొలతలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డీఐ సారంగపాణి తెలిపారు. రీసర్వే లో ముందుగా గ్రామ సరిహద్దు నిర్ధారణకు సర్వే, గ్రామకంఠం సరిహద్దుల సర్వే, ప్రభుత్వ కాలువలు రోడ్లు శిఖం భూముల సర్వే, ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, ఆసుపత్రులు, అసన్ చేసిన భూముల రీ సర్వే, పట్టాదారు భూముల రీ సర్వేను చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించారు.రైతుల వారీగా పాలిగన్ మ్యాప్ ల నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భూముల రీ సర్వే సమగ్ర వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వేయర్లు స్టాలిన్, విజయ్, సుజాత, తదితరులు ఉన్నారు.

# నూతన గ్రామ కమిటీల ఎన్నిక

### మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్



**మల్హర్, ఆగస్టు31(జనంసాక్షి):**మండలం లోని మూడు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది.అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ తెలిపారు. దుబ్బపేట గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర సతీష్ నాయక్, అడ్వాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రాజు, పెద్దతుండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల రవీందర్ లను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, మాజీ ఎంపిపి మలహల్ రావు, మండలం సర్పంచ్ పోరం అధ్యక్షురాలు,కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, సర్పంచ్ బండారి నరసింగరావు, మండల్ రాహుల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్,కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఆశ్రమ పాఠశాల పనులు నిలిపివేయాలి

### : ఐటీడీఏ పిఓ కు ఫిర్యాదు



**కాటారం ఆగస్టు 31 (జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన పనులను తక్షణమే నిలిపి వేసి, మళ్లీ గ్రామసభ ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం వీడీసీ కమిటీని ఎన్నుకోవాలని కోరుతూ మాజీ సర్పంచ్ చింతల సుధాకర్, అప్పాల భూమేష్ యాదవ్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కి ఫిర్యాదు చేశారు.గ్రామసభలో చర్చించకుండా, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా విడిసి తీర్మానాలు చేసినట్లు వారు పేర్కొన్నారు. మేడిపల్లి గ్రామానికి సంబంధం లేని పెద్ది మహేందర్‌ను అధ్యక్షుడిగా ఎలా నియమించారో, అలాగే సర్పంచ్ భర్తకు సంబంధించిన కుటుంబ సభ్యులుబంధువులు, పంచాయతీ సిబ్బంది పేర్లు తీర్మానాల్లో ఉండటంపై విచారణ చేయాలని కోరారు. సభ్యుల సంతకాలపై అనుమానాలు ఉన్నందున అసలు రికార్డులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని, అవసరమైతే ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత రద్దు చేసి, మళ్లీ గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలో కొత్త కమిటీని నిబంధనల ప్రకారం ఎన్నుకునే వరకు ఆశ్రమ పాఠశాల పనులను నిలిపివేయాలని వారు కోరారు. తీర్మానాలు తప్పుడు లేదా నకిలీవిగా తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

### పెండింగ్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

### ప్రజావాణిలో 72 దరఖాస్తుల స్వీకరణ





**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 31(జనంసాక్షి):**ప్రజా ఫిర్యా దుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యమని, దరఖాస్తుల పరి ష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా, సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమి షనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు టౌన్ ప్లానింగ్ 27,ఇంజినీరింగ్ 21,హెల్త్ అండ్ శానిటేషన్ 9,రెవెన్యూ 11,నీటి సరఫరా 3,హార్టికల్చర్ 01 మొత్తంగా 72 వినతులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల విభాగంలో జాం ఉపసర్పంచ్ ఫిర్యాదు

## సర్పంచ్ భర్త అనధికార జోక్యంపై ఆరోపణలు

**సారంగాపూర్: ఆగస్టు31( జనం సాక్షి)** గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం జరుగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ భర్త పంచాయతీ పాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ జామ్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బింగి గంగాధర్ సారంగాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి మహిళకు కేటాయించగా.. ఆమె భర్త పంచాయతీకి సంబంధించిన కీలక వ్యవహారాల్లో అనధికారికంగా జోక్యం చేసుకుంటున్నారని ఉప సర్పంచ్ ఆరోపించారు. పంచాయతీ అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారాన్ని తనకు తెలియజేయకుండానే పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు గ్రామసభ నిర్వహించలేదని, ఒకవేళ సమావేశాలు నిర్వహించినా రాత్రి వేళల్లో కార్యసూచీ పంపించి మరుసటి రోజు ఉదయాన్నే సమావేశాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పంచాయతీ సమావేశాల్లో ప్రస్తావిస్తే.. "అవన్నీ నేను చూసుకుంటా.. నీకెందుకు" అంటూ సర్పంచ్ భర్త మాట్లాడుతున్నారని ఉప సర్పంచ్ పేర్కొన్నారు. పంచాయతీ పాలనా వ్యవహారాల్లో సర్పంచ్ భర్త జోక్యం చేసుకోవడం ఎంతవరకు




సమంజసమో అధికారులు పరిశీలించాలని కోరారు.

**కార్యాలయంలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలి**

గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కార్యాలయంలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఉప సర్పంచ్ అధికారులను కోరారు. పంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధి పనులు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంచార జాతుల విముక్తి దినోత్సవ వేడుకలు




**తాండూర్, ఆగష్టు 31(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం (రూమ్ నెంబర్ ఎఫ్ 5) లో సంచార, అర్ధ సంచార జాతుల విముక్తి దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి శ్రీమతి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, వివిధ సంచారజాతుల కుల నాయకులు మరియు తాండూర్ మండలానికి చెందిన సంచార జాతుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభ సూచికగా గౌరవ అధికారులు మరియు కుల నాయకులు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. చారిత్రక నేపథ్యం మరియు ప్రాముఖ్యత: ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలో 1871 నాటి "నేర ప్రవృత్తి గల తెగల చట్టం" ద్వారా కొన్ని కులాలు, తెగలపై వేసిన అన్యాయమైన నేరస్థుల ముద్రను తొలగిస్తూ, స్వతంత్ర భారతదేశంలో 1952 ఆగస్టు 31న కేంద్ర ప్రభుత్వం వీరిని విముక్తి జాతులుగా ప్రకటించిందని గుర్తుచేశారు. ఆ చారిత్రక రోజు జ్ఞాపకార్థమే ప్రతి ఏటా ఆగస్టు 31న విముక్తి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సంచార జాతుల హక్కుల రక్షణ, విద్య, ఆర్థిక ఉపాధి మరియు ప్రభుత్వ సామాజిక సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలనే సంకల్పానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండలం మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంచార జాతుల ప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# టీబీ స్కానింగ్ క్యాంపును సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**నడికుడ ఆగష్టు 31 (జనం సాక్షి) :** రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాయపర్తి గ్రామంలో క్షయ వ్యాధి గ్రస్తులను, అనుమానితులను ముందస్తుగా గుర్తించేందుకు సోమవారం ప్రత్యేక క్షయ వ్యాధి స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మరియు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్న వల్నరబుల్ వ్యక్తులను గుర్తించి వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి మొబైల్ ఎక్స్రే యంత్రం ద్వారా గ్రామ పంచాయతీ భవనంలోనే ఛాతీ ఎక్స్రేలు తీసి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ప్రాథమిక చికిత్స అందించడంతో పాటు, ఎక్స్రే మరియు ఇతర పరీక్షల్లో అనుమానాస్పదంగా కనిపించిన వారిని గుర్తించి, మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో తదుపరి పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ రాయపర్తి పిహెచ్సి పరిధిలోని అన్ని గ్రామాల్లో సంచార ఎక్స్రే వాహనం ద్వారా ప్రజలకు ఛాతీ ఎక్స్రేలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి స్పుటమ్ నమూనాలు సేకరించి క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి వెంటనే చికిత్స అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్షయ వ్యాధి నియంత్రణలో సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ శ్రీనాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ విద్యార్థులకు ఉచిత టిజిపిఎస్సీ శిక్షణ

## దరఖాస్తులకు ఆహ్వానం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో టిజిపిఎస్సీ గ్రూపు-1, 2, 3, 4 పరీక్షలకు ఉచిత ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. కుమారస్వామి అనోద తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులలో పేదరికంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన పట్టభద్రుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, సెప్టెంబర్ 15 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కేవలం 100 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని, అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ పత్రాలు, ఆధార్ పత్రంతో పాటు ఒక పాస్ ఫోటోతో హాజరు కావాలని సూచించారు. ఈ శిక్షణ ఇందిరా ప్రియదర్శిని పట్టభద్ర కళాశాల ఆవరణం, నాంపల్లి హైదరాబాద్ లో నిర్వహిస్తారని, మరిన్ని వివరాలకు 040-23236112, 9059050062 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# సంచార జాతుల త్యాగాలను స్మరించుకుందాం

- జిల్లా అధికారి ఇందిర.
- విముక్త జాతుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సంచార జాతుల త్యాగాలను స్మరించుకుందామని, వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇ. ఇందిర పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం విముక్త జాతుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో అన్యాయంగా నేరస్తులుగా ముద్రపడిన సంచార, అర్ధ సంచార కులాలను అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో 31-08-1952న వీరిని విముక్త జాతులుగా ప్రకటించడం జరిగిందని, అప్పటి నుండి ప్రతి ఏటా ఆగస్టు 31న విముక్త జాతుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నుండి గుంజె స్వామి, మిర్యాల రాజయ్య, ఆలకుంట్ల ఐలమ్మ, గంధం సురేందర్, వీరభద్రీయ సంఘం నుండి కర్రె రాజేందర్ నాగరాజు, మల్యాల తిరుపతి, బుక్క అయ్యవారి సంఘం నుండి అన్నం వీరసత్యనారాయణ, సాధుల శ్రీకాంత్, మేదర సంఘం నుండి చందా ప్రసాద్, రాజయ్య, రవీందర్ తదితర సంఘ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఇటీవల సింగపురం రాజేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీసర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ సోమవారంరోజున మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, ఆర్థిక సహాయంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీఎంపీటీసీ సింగపురం దయాకర్ , నాయకులు సింగపురం రమేష్ కుమార్, సింగపురం వెంకటయ్య, సింగపురం సందీప్ (ఆర్టీసి), మాతంగి దేవయ్య, సింగపురం ప్రశాంత్, అకారపు శేషి,సింగపురం అబిలాష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 31(జనంసాక్షి)** పేదలకు సీఎం రిలీఫ్ పండ్ వరమని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల, కొడకండ్ల, పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల లబ్దిదారులకు రూ. 1 కోటి 5 లక్షల 54 వేల, వంద సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు ఆపదలో ఉన్నప్పుడు అదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అన్నారు. అనారోగ్యంతో బాదపడుతూ ఆస్పత్రిలో వేలకు వేలు ఖర్చు చేసి నష్టపోకుండా ప్రభుత్వమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు. ముఖ్య నాయకులు. ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

## డిఆర్ఓ వి రవి కుమార్



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 31(జనంసాక్షి).**ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్ఓ వి రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ (ఐడిఓసి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ వి రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ సందర్భంగా డిఆర్ఓ వి రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శుద్దీకరణ కార్యక్రమం నిర్వహించిన వారిపై కేసు నమోదు చేయాలి

## ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన దళిత నాయకులు




**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :**ఉత్తరఖాండ్ రాష్ట్రంలోని హల్ద్వానిలో కాంగ్రె స్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభానంతరం శుద్దీకరణ కార్యక్రమం నిర్వహించిన వ్యక్తులపై, కార్యక్రమాన్ని సమ ర్థించిన ఉత్తరఖాండ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మహేంద్ర భట్ పై కేసు నమోదు చేయాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్ కోరారు. శుద్దీకరణ కార్యక్రమం నిర్వహించిన వ్యక్తులపై, కార్యక్ర మాన్ని సమర్థించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సోమవారం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్ ఆధ్వర్యంలో దళిత నాయకులు స్థానికపోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చేపూరి వినోద్ మాట్లాడుతూ ఉత్తరఖాండ్ రాష్ట్రంలోని హల్ద్వాని లోని రామలీల మైదానంలో ఈనెల 8న నిర్వహించిన సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, సీనియర్ దళిత నాయకుడుమల్లికార్జునఖార్గే పాల్గొనడం జరిగిందన్నారు. ఖార్గే పాల్గొన్న ప్రదేశం అపవిత్రమైందని పేర్కొంటూ శు ద్ధికరణ కార్యక్రమం చేయడం సరైంది కాదన్నారు. శుద్దీకరణ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వ్యక్తులపై దర్యాప్తు చేసి నేర నిర్ధారణ అయితే ఎస్సీ,ఎస్టి ఆక్టు 1989 లో వర్తించే నిబంధనల కింద కేసు నమోదు చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో చేపూరి వినోద్ తో పాటు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నలిమెల ఏలియ, ఏఎంసి డైరెక్టర్ మారపాక వసంత్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఐలపాక శ్రీనివాస్, దళిత నాయకులు భాస్కుల రామచంద్రం, చేపూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# లక్నవరం చెరువు నీరు వెంటనే విడుదల చేయాలి



**ఆగస్టు31 (జనం సాక్షి):గోవిందరావుపేట:** మండల కేంద్రంలో ఈరోజున రైతులు రైతు వేదికలో సమావేశమైనారు.ఈ సమావేశంలో రైతు నాయకులుతుమ్మల వెంకట్ రెడ్డి,గొల్ల ల నర్సిరెడ్డి, మాచినేని సాంబశివరావు మాట్లాడుతూ లక్నవరం చెరువు గతంలో 26 ఫీట్లు ఉంటే మొత్తం ఆయకట్టుకు మీరు సరిపోతుందని ప్రస్తుతం 22.4 ఫీట్ల నీరు ఉందని తక్షణమే వారం రోజులు లోపు నీరు విడుదల చేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 18న కలెక్టర్ గారు నిర్వహించిన రైతుల సమావేశంలో రైతులందరూ ముక్తకంఠంతో నీరు వదలాలని కోరారు పది రోజులకు ఒకసారి నీరు వదిలి తిరిగి పది రోజులు బంద్ పెట్టి మరల 10 రోజుల్లో నీరు విడుదల చేస్తే ఇప్పుడున్న 22.4 పిట్లనీరు ఇప్పుడున్న పొలాలకు సరిపోతుందని ఇప్పటికే 60% నాట్లు పూర్తయ్యాయని, నాట్లు వేసి 40 నుంచి 50 రోజులు పూర్తయిందని ఇంకా చెరువులో డెడ్ స్టోరేజీ వాటర్ మిగిలి ఉంటుందని రైతు నాయకులు అనుభవ పూర్వకంగా పేర్కొన్నారు.ప్రధాన మూడు కాలువలో షిల్ట్ రైతులు సొంత ఖర్చులతో తీసుకున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే నాట్లు వేసి పొలాలు ఎండిపోయే దశకు వచ్చాయని మీరు వదలకపోతే రైతులకు తీవ్ర నష్ట జరుగుతుందని ఎకరాకు 20 వేల పైన రైతులు ఖర్చు పెట్టినారని పేర్కొన్నారు సెప్టెంబర్ 7 వరకు ప్రభుత్వం ఆలోచించి నీరు వదలక పోతే రైతులు సెప్టెంబర్ 10 తర్వాత జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని ముక్తకంఠంతో నిర్ణయం చేయడం జరిగింది. కావున ప్రభుత్వం రైతుల్ని ఆలోచించి వెంటనే నీరు విడుదల చేయాలని కోరారు అనంతరం 53 మందితో రైతు కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతు నాయకులు భూక్య దేవనాయక్,శ్రీనివాసరావు, వాసం స్వామి, భూ రెడ్డి మధు, అశోక్,రామస్వామి, నిమ్మగడ్డ,సతీష్,చింతల లింగారెడ్డి, తీగల ఆది రెడ్డి,సమ్మిరెడ్డి, మేడ సైదిరెడ్డి,శేషగిరి రావు,రవి, లాకావత్ నరసింహ,నాయక్,శ్రీనివాస రెడ్డి,వెంకట పాపిరెడ్డి,బొబ్బ సత్తిరెడ్డి, మార్కా సతీష్, కొత్త సుధాకర్ రెడ్డి,మద్దినేని తేజ రాజు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 13 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని సంబంధిత పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని, ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలి

## : డీఆర్ఓ వసంతకుమారి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని డీఆర్ఓ వసంతకుమారి ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 62 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ, వినతులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం భూపాలపల్లి ఆర్డీవోగా విధులు నిర్వర్తించి ప్రస్తుతం వికారాబాద్ డీఆర్ఓగా విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందిన మంగీలాల్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

## ములుగు జిల్లా పేసా అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు



**మంగపేట, ఆగస్టు31(జనంసాక్షి):**హైదరాబాద్ తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తు అనుమానాస్పద స్థితిలో మృత్యువాత గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన శిరీష మృతి ఎంతో దారుణమైంది అని ములుగు జిల్లా పెస అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష మృతికి కారకులైన నింధితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఇంతటి దారుణానికి వడిగట్టిన దోషులు ఎంతటి వారైనా ప్రభుత్వం ఉపేక్షించరాదని ఆయన అన్నారు. అలాగే ఆదివాసి మహిళా అయిన శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆదివాసి సమాజం తరపున పోరాటం కొనసాగిస్తామని శిరీష కుటుంబానికి ఆదివాసి సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు తెలుపుతామని ఆయన స్పష్టం చేశారు.

# ఎం ఆర్ పీ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నమిడ్ల నరేష్

## ఏం ఎస్ పి.అధ్యక్షులుగా.మంద అనిల్ కుమార్




**జనం సాక్షి 31ఎల్క్ తుర్తి** మండల గోపాల్ పూర్ గ్రామానికి చెందిన నమిడ్ల నరేష్ ను ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా.ఏం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులుగా మంద అనిల్ కుమార్ ను ఎన్నుకున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడ్డూరి అనిల్ మాదిగ మండల అధికార ప్రతినిధి జూపాక మధుకర్. ఏం ఎస్పీ అధ్యక్షులు కొయ్యడ రాజేందర్ ఆధ్వర్యములో ఎనుకున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా నమిల్లా నరేష్.మంద అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకై ముందుకు నడుస్తూ మాదిగ ల హక్కుల ఐక్యతను చాటుతు నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా మండల నాయకుల ఆధ్వర్యములోనడుసుకుశీటాని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా ఉపాధ్యక్షులుగా వై రాజేష్ ప్రధాన కార్యదర్శి గా ఎల్తూరి అజయ్ సభ్యులుగా జూపాక సుమన్ నమిల్ల శివకృష్ణ కొయ్యడ ప్రవీణ్ కుమార్ జూపాక రాహుల్ మారేపల్లి దిలీప్.పవన్ చరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మూడో వారానికి మూడు ఫిర్యాదులు

## ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం.. ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలంటున్న ప్రజలు



**దిలావర్‌పూర్, ఆగస్టు 31, (జనం సాక్షి)** మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన క్రమంగా పెరుగుతోంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ గ్రామాల నుంచి పలువురు ఫిర్యాదుదారులు హాజరై తమ వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై అధికారులకు అర్జీలు సమర్పించారు. ఎంపీడీవో అరుణ రాణి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గ్రామంలోని శిథిలావస్థకు చేరుకున్న ఎస్సీ బాలుర వసతిగృహం సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మిషన్ భగీరథకు సంబంధించిన సమస్యలు, ఒకే సర్వే నంబర్లతో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కంజర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పేరు ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అర్హత ఉన్న తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ప్రజావాణిలో అర్జీ సమర్పించారు. సాంగ్వి, బన్సపల్లి గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. నిరంతర వైద్య చికిత్స అవసరమవుతున్న నేపథ్యంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం నుంచి పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

**ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తాం**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అరుణ రాణి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**మరింత అవగాహన కల్పించాలి**

మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమై మూడో వారానికి చేరుకునే సరికి ప్రజల నుంచి స్పందన రావడం స్వాగతించదగ్గ పరిణామంగా భావిస్తున్నారు. అయితే కార్యక్రమం ఉద్దేశం, అందుబాటులో ఉన్న సేవలు, ఫిర్యాదుల పరిష్కార విధానం వంటి అంశాలపై గ్రామస్థాయిలో ఇంకా విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది, గత రెండు వారాలుగా వారానికి ఒక్కో ఫిర్యాదు రావడమే ఇందుకు ఉదాహరణ. ప్రజా ప్రతినిధులు తమ తమ పరిధిలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను గుర్తించి, వారికి ప్రజావాణి కార్యక్రమంపై అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. ముఖ్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎజాజ్ అహ్మద్, ఏవో రాజశేఖర్ రెడ్డి, ఏపీవో దివ్య రెడ్డి, డీఈ కమలాకర్, ఏఈ శంకర్, ఏఈ ఫాతిమా, బీట్ ఆఫీసర్, వసతిగృహాల వార్డెన్లు తదితర అధికారులు పాల్గొన్నారు. బాలుర ఎస్సి హాస్టల్ గురించి వినతిపత్రం ఇస్తున్న వార్డు సభ్యులు .

# ఈరవెన్నులో సింహ ద్వారం దర్వాజా ప్రతిష్ఠాపన



**పాలకుర్తి, ఆగస్టు 31 (జనంసాక్షి)** మండలంలోని ఈరవెన్ను గ్రామంలో శివాలయ నిర్మాణంలో భాగంగా ఆలయ సింహద్వారా (దర్వాజను ఎత్తే కార్యక్రమం) సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అధ్యంతం భక్తులు, గ్రామస్తులు, దాతలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల సమక్షంలో శివ నామస్మరణ ధ్వనుల మధ్య వేద పండితుల సమక్షంలో సింహ ద్వారం దర్వాజా ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ప్రాంగణం మొత్తం శివనామ సంకీర్తనతో మార్మోగింది. ఈ సందర్భంగా పూజారులు స్వామివారికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పూలమాలలు వేసి, నైవేద్యం అనంతరం హారతి సమర్పించారు. దైవ చింతన మనిషిని సన్మార్గంలో నడవడానికి, ప్రశాంతతకు అవసరమని, దేవాలయ పునః ప్రతిష్ట లోపాలు పంచుకొని, దర్వాజా ఎత్తే కార్యక్రమంలో పాల్గొనడం తమ పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. దేవాలయ పునర్నిర్మాణంలో దాతలు. భాగస్వాములు కావాలని కోరారు.

# చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎస్‌జిఎఫ్ఐ జోనల్ సెక్రెటరీగా సుజాత



**చెన్నారావుపేట, ఆగస్టు 31 ( జనం సాక్షి):** చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎస్ జిఎఫ్ఐ జోనల్ సెక్రెటరీగా సుజాతను ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి పాపమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 2026- 27 సంవత్సరంనకు గాను నూతన ఎస్ జిఎఫ్ఐ సెక్రటరీగా సూరిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఈ. సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ మాట్లాడుతూ క్రీడలను సజావుగా నిర్వహించాలని క్రీడలతో విద్యార్థులు మానసిక ఆరోగ్యశీ, క్రమశిక్షణ కలిగి ఉంటారని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎస్ జి ఎఫ్ఐ జోనల్ సెక్రటరీ వి.స్వప్న, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు బిక్షపతి, సతీష్, మంజుల, రమేష్. నర్సింహా రాములు, ఏ. రమేష్, కమలమ్మలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా



**పాలకుర్తి, ఆగస్టు 31(జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి వెయ్యిరోజులు పూర్తయిందని ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇందులో ఏ హామీ అమలు చేయలేదని ఘాటుగా విమర్శించారు. అరుగ్యారంటీలు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చిట్యాల సోమన్న, సోమ సత్యం, నాగయ్య, ఇంద్రారెడ్డి, నరేష్, ఒగ్గుల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ సమర భేరి...

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు.
- మండలంలో సెప్టెంబర్ 2నుండి మొదలు



**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 31(జనం సాక్షి ):-** భారత్ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ అధినేత, గులాబీ బాస్ కె.చంద్రశేఖర్ రావు,కేటీర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ సమరబేరి కార్యక్రమం సెప్టెంబర్ 2 నుండి వారం రోజుల పాటు మండలం లో జరిగే కార్యక్రమంలో ప్రతి బిఆర్ఎస్ సైనికులు పాల్గొని వెంకటాపురం మండల పార్టీని బలోపేతం చేస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నర్సింహామూర్తి మాట్లాడుతూ... 1000రోజుల కాంగ్రెస్ పాలనపై తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు 420 హామీలు ప్రజలకి ఇచ్చి పచ్చి మోసం చేశారాని అన్నారు. రైతులకు, మహిళలకు, వృద్దులకు, వికలాంగులకు,విద్యార్థులకు, నిరుద్యోగుకులకు, రైతు కూలీలకు,ఇచ్చిన హామీలు వెంటనే పార్షికరం చేయాలనీ లేని ఏడలా ప్రజల మద్దతుతో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న దశల వారీగా ఉద్యమాలు చేస్తామని అయన తెలిపారు. బిఆర్ఎస్పార్టీ మండల ఆధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ సమరబెరీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు బిఆర్ఎస్‌కి సంబందించిన ప్రజాప్రతినిధులు మండలంలోని అన్ని వర్గా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 31(జనంసాక్షి):** ఏరియా ఆసుపత్రి ఆవరణలోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీ.ఎం.ఓ. డా. మదుకుమార్ దంపతులుప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు జరపగా, అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. సీ.ఎం.ఓ.కిరణ్‌రాజ్ కుమార్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సహకారంతో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేక పూజలు, హోమంలో అధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజనంలో పలువురు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. వేడుకల విజయవంతానికి సహకరించిన అధికారులకు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ సమరభేరిని విజయవంతం చేద్దాం

### ,420 హామీల కాంగ్రెస్ బూటకపు పాలనను నిలదీద్దాం

### మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్




**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి)** :మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు శ్రీ కేటీ ఆర్ పిలుపు మేరకు దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసి కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూసెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ చేసిన మోసాల పై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట చేపట్టాలి అని అన్నారు.వారం రోజుల పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. 420 హామీల మోసంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వెయ్యి రోజులైనా ఇప్పటివరకు నెరవేరని హామీల పై ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా కాంగ్రెస్ హామీల వైఫల్యం,అవినీతిని ఎండగట్టి విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులకు సూచించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి...వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి...తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజులు నిండుతున్న సందర్భంగా ఆ పార్టీ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున కార్యాచరణకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు సమాజంలోని అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున వినూత్నగా తీసుకెళ్లేందుకు సిద్ధమవ్వాలి అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి , మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు,లీగల్ సెల్ బాధ్యులు, మహిళా డివిజన్ ప్రెసిడెంట్లు, విద్యార్థి విభాగం నాయకులులతదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వెయ్యి రోజులు

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఆగష్టు 31, (జనంసాక్షి)**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం రాష్ట్ర ప్రస్థానంలో ఒక మైలురాయి అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వేయి రోజులలో కేవలం ప్రభుత్వ మాత్రమే మారలేదు, తెలంగాణ ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య పూర్తి పునరుద్ధరించబడిందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు వెయ్యి రోజుల్లో బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి లక్షలాది మంది రైతులకు రుణ విముక్తి కల్పించడం, రైతు భరోసా మొత్తాన్ని ఎకరానికి రూ.12 వేలకు పెంచడం, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్లకు బోనస్ అందించడం ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయిస్తూ, ఉచిత వ్యవసాయ విద్యుత్, రైతుబీమా, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని వివరించారు. పేదలు, మహిళలు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే ఎల్పీజీ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలతో పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. యువతకు ఉద్యోగాలు, విద్యారంగానికి కొత్త ఊపు తెస్తుందని, తెలంగాణ యువతలో నమ్మకం కలిగించేలా దాదాపు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం గొప్ప విజయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి



కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేయడం, పాఠశాలలు, కళాశాలల్లో అల్పాహారం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు దోహద పడుతున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధే నా ప్రధాన బాధ్యతగా వెయ్యి రోజుల ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం దృష్టికి ప్రజల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని, రానున్న రోజుల్లో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం అని స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, కార్మికులు, బడుగు బలహీనవర్గాలను కేంద్రబిందువుగా చేసుకుని కొనసాగుతున్న ప్రజాపాలనతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

# ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రధాన లక్ష్యం మహిళల భద్రత

### వరంగల్ క్రైమ్ ఎ సి పి సదయ్య అవగాహన సదస్సు



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు31 (జనంసాక్షి)**:నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ క్రైమ్ ఏసీపీ సదయ్య అన్నారు. వరంగల్ లోని పాలిటెక్నిక్ కాలేజీ లో దాదాపు 250మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ క్రైమ్ ఏసీపీ సదయ్య మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగహన కలిగివుండాలని మరియు మహిళలు ఒంటరిగా తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు లిటీ-సేఫ్లి ఆప్ ను ఉపయోగించుకోవాలని, లిటీ-సేఫ్లి ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు తాము నివసించే ప్రదేశాలలో అయినా అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు ఎ హెచ్ టి యూ నుండి సీఐ రమేష్ ,షీ టీమ్ ఎస్ ఐ స్వాతి సిబ్బంది మరియు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఈవో సత్యనారాయణ రెడ్డి కి సన్మానం



**పాలకుర్తి, ఆగస్టు 31 (జనంసాక్షి)** పాలకుర్తి మండల కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా సోమవారం బ్యాంకు కార్యాలయంలో ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి తోపాటు డైరెక్టర్లు పాలకవర్గం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో సీఈఓ సత్యనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపినాలను అందజేసేవాడని ఉన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు విన్నవించేవాడని పేర్కొన్నారు. గత 35 సంవత్సరాల నుండి సీఈవోగా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి బ్యాంకు అభివృద్ధికి, ఖాతాదారులకు అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు.బ్యాంకు డైరెక్టర్లు గూడరాఘవులు. దండేబో యిన నాగమల్లు.చిగురు శేఖర్.ఎడవెల్లి పుష్పలత, సోమల్లయ్య,వాసు నాయక్.వీరన్న.వెంకన్న.గంట రామయ్య. బ్యాంక్ సిబ్బంది పుస్కూరి మధుకర్ రావు. దయాకర్. వేణు. రాజు. యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ వాలంటీర్‌గా సందీప్ ఎంపిక




**పాలకుర్తి, ఆగస్టు 31 (జనంసాక్షి)** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ పరిధిలోని 'మేరా యువ భారత్' సంస్థ జాతీయ యువజన దళం (ఎన్వైసీ) పథకం కింద పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎలమకంటి సందీప్ పాలకుర్తి, దేవరుప్పుల. మండలాల బ్లాక్ వాలంటీర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా యువజన అధికారి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని, 'వికసిత్ భారత్' సాధనకు కృషి చేస్తానని సందీప్ తెలిపారు. యువతీ యువకులు మేరా భారత్ పోర్టల్‌లో సభ్యులుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. తన ఎంపికకు సహకరించిన డి వై ఓ సంజీవ్, అకౌంటెంట్ దేవీలాల్,డిజి.నామినిలు రజిత, నాగార్జునలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మేరా యువ భారత్ యువ వాలంటీ ర్‌గా ఎంపికైన ఎలమకంటి సందీప్‌ను గ్రామస్తులు, యువత మరియు పలువురు అభినందించారు.

# నాటకాలు అంటే ఆయనకు ప్రాణం

## భక్తి గీతాలు భజనలతో అలరింప చేస్తాడు

### ఆయనే గొలుసు బిక్షపతి



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 31 (జనం సాక్షి)**ఆయన దేవతల వేషాలు వేసి పద్యాలు పాడితే ఆహుతులందరూ తన్మయత్వం చెందాల్సిందే.. భక్తి గీతాలు భజనలు చేస్తే అందరూ అలరించిపోవాల్సిందే.. నాటకమే జీవితం గా.. జీవితమే నాటకంగా.. 1996 నుండి రంగస్థల పద్య నాటకం కళాకారుడిగా బిక్షపతి కొనసాగుతున్నాడు. వీరబ్రహ్మేంద్రస్వామి నాటకంలో బ్రహ్మేంద్రస్వామిగా, శ్రీకృష్ణరాయ బారంలో కృష్ణుడిగా, రామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా ఎన్నో వేషాలు వేసి ఆ పాత్రలకు జీవం పోస్తూ వృద్ధాప్యంలో కూడా ఇంకా అదే నాటక రంగంలో చక్కని పేరును సంపాదిస్తున్నాడు బిక్షపతి. ట్రాక్ లో 60 నుంచి 100 రకాల భక్తి గీతాలు తో పాటు సమాజాన్ని చైతన్య పరిచే అనేక గీతాలను పాడుతున్నాడు. అంతర్ జిల్లా స్థాయిలో కేసముద్రంలో 1996లో భక్తి గీతాల పోటీలలో ప్రథమ బహుమతిని బిక్షపతి సాధించాడు. అప్పటి వరంగల్ జిల్లా డిపిఆర్ఓ జగన్ తో పాటు ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్, అర్జున అవార్డు గ్రహీత పిచ్చయ్య చేతుల మీదుగా పలు ప్రశంసలను అవార్డులను బిక్షపతి అందుకున్నాడు. వాల్మీకి బోయ కులానికి చెందిన బిక్షపతి ఎక్కడైనా ప్రదర్శనలు ఉత్సవాలు జరగని సమయంలో ఉపాధి కోసం తాను ఎలక్ట్రికల్ పని లేదా కూలి పనికి వెళ్తున్నట్టు తెలిపాడు. ప్రభుత్వం తమ రంగస్థలం పద్య నాటక కళాకారులను ఆదుకోవాలని, వారికి గుర్తింపు కార్డులతో పాటు ఉపాధి అవకాశాలను కలిగించాలని, పింఛన్లను అందించాలని బిక్షపతి కోరుతున్నాడు.

# భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.**



**బెల్లంపల్లి, ఆగష్టు 31, (జనంసాక్షి)** సమగ్ర భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం ఆయన బెల్లంపల్లి మండల చాకెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకపల్లి గ్రామంలో సమగ్ర భూ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయన్నారు. భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి రైతు ఈ రీ-సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులు, సరిహద్దులు స్పష్టంగా ఉండేలా సమగ్ర సర్వేను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రైతులు తమ భూములకు సంబంధించిన అవసరమైన పత్రాలతో అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం--1923లోని సెక్షన్ 5, 6(1) ప్రకారం చాకపల్లి గ్రామంలోని అన్ని భూములను రీ-సర్వే చేయడానికి చేపడుతున్న ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, స్థానిక సర్పంచ్ జంబి మౌనిక నరేష్, రైతులు, రెవెన్యూ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంత... ప్రయాణికులకు చింత...

- బస్టాండ్‌లోకి వెళ్ళని బస్సులు.
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.



**బెల్లంపల్లి, ఆగష్టు 31, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల ఓవర్ బ్రిడ్జి సమీపంలో కొత్త బస్టాండ్ మూల మలుపు వద్ద రోడ్డు మధ్యలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద గుంత ఏర్పడింది. ఈ గుంత సరిగ్గా బస్సు బస్టాండ్ లోపలికి వెళ్లే మలుపు వద్ద ఏర్పడటంతో బస్సు బస్టాండ్ లోపలికి వెళ్లలేక పోతుంది. దీంతో ప్రయాణికులను బస్టాండ్ లో కాకుండా రోడ్డుపై వదిలి వెళుతుంది.

**ఎండకు ఎండుతూ...వానకు తడుస్తున్న ప్రయాణికులు.**

ఆసిఫాబాద్, కాగజ్ నగర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్తుండగా మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వైపు వెళ్లే బస్సులు మాత్రం మూల మలుపు వద్ద ప్రమాదకరంగా గుంత ఉండటంతో ప్రయాణికులను రోడ్డు పైనే దించి అక్కడ ఉన్న ప్రయాణికులను ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వైపు వెళ్లే ప్రయాణికులను తీసుకెళ్తుంది. కాగా రోడ్డు పక్కన కనీసం ఎలాంటి బస్ షెల్టర్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండి, వానకు తడుస్తున్నారు. ఒకవేళ రోడ్డు పక్కన ఎవరిదైనా ఇంటి వసారాలో వర్షానికి గాని, ఎండకు గాని ఉపశమనం పొందుదాము అనుకొని ఆగితే బస్సు మిస్ అవుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు చిన్న సమస్య పరిష్కారించలేక పోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుంతను పూడ్చి బస్సులను బస్టాండ్ ఆవరణలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

- తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్)రాష్ట్ర నాయకులు బానోత్ వెంకట్ నాయక్ డిమాండ్.
- గూడూరులో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు.



**గూడూరు,ఆగస్టు31(జనంసాక్షి):** తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ రక్షణ సేన (టి ఆర్ఎస్)రాష్ట్ర నేత బానోతు వెంకన్న నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండలం కేంద్రంలో తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ బంజారా సంస్కృతిని భావితరాలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా తీజ్ ఉత్సవాలను ప్రతి ఏటా అన్ని గ్రామాలలో ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. తొలుత పెళ్లికాని బంజారా యువతులు గోధుమ బుట్టలను మంచిపై చేర్చారు. బంజారాల ఆరాధ్య దైవాలు మేరా మా యాడి, సంతు సేవాలాల్, సీతలా భవాని చిత్రపటాలకు పూలమాలలు వేశారు. డప్పుల దరువులకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ బంజారా సంస్కృతిని ప్రతిబింబింపజేశారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు గురు వాల్య నంద స్వామి,సాధుల మండల అధ్యక్షులు పుల్య నాయక్, వాంకుడోత్ భరత్ నాయక్, వి. స్వామి,సుధాకర్ మంగీలాల్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి

**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఘనపూర్ స్టేషన్ యస్ కిరణ్ ప్రకాష్ మౌఖిక ఆదేశాలతొ సోమవారం డివిజనల్ పరిపాల నా అధికారి పావణి, సీనియర్ సహకులు శ్రీప్రీయ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ లోని వివిధ సమస్య లపై 8 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డీవిజన్ స్థాయి అధికా రులు, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల యం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సన్న వరి రకాలు సాగు చేస్తున్న

# రైతులు పేరు నమోదు చేసుకోవాలి



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :** ఏడు సన్న వరిరకాలు సాగు చేస్తున్న రైతులు ఈ నెల 10లోగా తప్పనిసరిగా పేరు, వరి రకం గ్రామవ్యవసాయ అధికారివద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాల్‌కు 500 బోనస్, సొంత విత్తనం, ఇతర రైతుల నుంచి పొందినవిత్తనంతో సాగుచేసిన రైతులుకూడా వివరాలు నమోదు చేయాలని అన్నారు. వానాకాలం--2026లో ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిన ఏడు సన్న వరి రకాలను సాగు చేస్తు న్న రైతులందరి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని,అర్హతకలిగిన ఒక్క రైతు కూడా నమోదు, బోనస్ ప్రక్రియలో మిగిలిపో కుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలి పారు. గుర్తింపు పొందిన విత్తన డీలర్ వద్దపై ఏడు రకాల్లో ఏదైనా విత్తనంకొనుగోలు చేసిన రైతుల పేరు, విత్తనం కొనుగోలు వివరాలు, పరిమాణం తదితర సమాచారాన్ని సంబంధి త విత్తన డీలర్ నిర్దేశించిన వెబ్‌సైట్/పోర్టల్ లో నమోదు చేయాలని, చేసిన వివరాలను సంబంధిత మండల వ్యవసాయ అధికారి పరిశీలించి ధృవీకరించి పోర్టల్‌లో నిర్ధారించ డం జరుగుతుందని, సొంత విత్తనంతో సాగు చేసిన రైతులు కూడా నమోదు చేసుకోవాలని అన్నారు.

## డిసిపి రాజా మహేందర్ నాయక్‌ను సన్మానించిన కృష్ణమూర్తి




**స్టేషన్ ఘన్ పూర్,ఆగస్టు 31 ( జనం సాక్షి ) :** జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజా మహేందర్ నాయక్‌కు ఐపీఎస్ హోదా రావడం పట్లా సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి సోమవారం అభినందనలు తెలిపి డీసీపీ రాజా మహేందర్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సత్కరించిన వారిలో సీనియర్ సీనియర్ జర్నలిస్టు చింత కింది కృష్ణమూర్తితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మినుముల యాదవ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలకు పరిష్కార మార్గం

**దేవరుప్పుల, ఆగస్టు 31 (జనం సాక్షి):** దేవరుప్పుల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో సెప్టెంబర్ 2న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఫోరం చైర్మన్ జి. నాగప్రసాద్ తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్లు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, మీటర్లు, కొత్త సర్వీసులు, అధిక బిల్లులు, పేరు మార్పు తదితర సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేయవచ్చున్నారు. దేవరుప్పుల, మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# తప్పులున్న ఓటర్ల వివరాల సేకరణ



**నెన్నెల ఆగస్టు 31 జనం సాక్షి** నెన్నెల, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తప్పులు ఉన్న ఓటర్లు, మ్యాపింగ్ కాని ఓటర్లకు గత వారం రోజులుగా అధికారులు నోటీసులు అందించారు. సోమవారం నుంచి సంబంధిత ఓటర్ల వద్దకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను పరిశీలించి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నారు. నోటీసులో పేర్కొన్న గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకువస్తే, పరిశీలన అనంతరం తిరిగి ఓటరుగా నమోదు చేస్తామని తహసీల్దార్ పిప్పరి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ సులోచన రాథోడ్, జీపీఓ సుజాత, బూత్ స్థాయి అధికారి సువర్ణ, ఓటర్లు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ

## 11వ వార్షికోత్సవ సంబరాలు




**తాండూర్, ఆగష్టు 31(జనం సాక్షి)** హైదరాబాద్, నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ వేదికగా అత్యంత వైభవంగా నిర్వహించిన 11వ వార్షిక సెమినార్ యానివర్సరీ వేడుకల్లో ప్రముఖ సివిల్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ రామగౌని మహీధర్ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణలో ప్రైవేట్ సెక్యూరిటీ రంగం పురోభివృద్ధి, తాజా సాంకేతిక పోకడలు మరియు భద్రతా ప్రమాణాలపై జరిగిన ఈ సెమినార్‌లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరికీ మరియు నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు



**ఖానాపూర్ ఆగష్టు 31 (జనం సాక్షి)** మండలంలోని మస్కాపూర్ కేజీబీవీ పాఠశాలలో పిజిసిఆర్టి నియామకాలలో రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జారీచేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించారని న్యాయవాది యస్. శ్రీనివాస్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ఈ ఫిర్యాదును అందజేశారు. రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటించకుండా నియమించిన మస్కాపూర్ కేజీబీవీ పీజీ సిఆర్టి నియామకాలపై సమగ్ర విచారణ జరపాలని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. వాస్తవాలను గ్రహించి నిబంధనలకు విరుద్ధంగా చేసిన నియామకాలను రద్దు చేసి రాష్ట్ర ప్రాజెక్టు అధికారి జారీచేసిన మార్గదర్శకాలను అనుసరించి తిరిగి నియామకాలు చేపట్టాలని ఆయన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ సుజాతతో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ కిరణ్ కుమార్



**రామకృష్ణాపూర్, ఆగస్ట్31 (జనంసాక్షి):** మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, క్రైమ్ డైరీ, పెండింగ్ కేసుల ఫైళ్ళు, సిడి ఫైళ్ళను, సీసీ కెమెరాలు పనితీరును అయన పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మందమర్రి సి.ఐ.పర్స రమేష్, పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తో కలిసి మొక్కలు నాటారు. అంతకుముందు పోలీస్ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెన్నెలలో ప్రజావాణికి 8 దరఖాస్తులు



**నెన్నెల, ఆగష్టు 31 (జనం సాక్షి)** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నెన్నెలలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో, ప్రజావాణి నోడల్ అధికారి అల్లం పూర్ణచందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో 7 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, ఒక దరఖాస్తు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినదిగా అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను స్వీకరించిన అధికారులు సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పని చేయాలి

- ముదిరాజ్ మహాసభ నాయకులు..
- పొన్నం మొగిలి, శానబోయిన రాజ్ కుమార్ పిలుపు..



**దుగ్గొండి, ఆగస్టు 31 (జనం సాక్షి):** ముదిరాజ్ కులస్తులు అందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కుల సాధన కోసం పరిశ్రమిస్తూ ఆర్థికంగా రాజకీయంగా ఎదిగాలని ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి, ముదిరాజ్ మహాసభ ఎన్నారై ముదిరాజ్ కన్వీనర్ శానాబోయిన రాజ్ మార్ పిలుపునిచ్చారు సోమవారం దుగ్గొండి మండలం మల్లంపల్లి మత్స్య పారీశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ అభినందన సభ కు తాళ్ల రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా పాల్గొన్న వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, ప్రత్యేక ఆహ్వానితులుగా శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఎన్ఆర్ఐ రాష్ట్ర ముదిరాజ్ కన్వీనర్ సభను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భం గా మల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సభ్యులను అభినందించారు. ముదిరాజుల హక్కుల కోసం సంఘ సమస్యల కోసం అందరం ఏకతాటిపై ఉండి మన హక్కుల కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో మన జాతికి మంచి గుర్తింపు వస్తుందని అందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని కోరారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం మే 31 వరకు ప్రమాద బీమా పథకమునూ నిలిపి వేయడమైనది అట్టి విషయమై తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్, చైర్మన్ శాసనమండలి నేటి ప్రభుత్వ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు దృష్టికి ప్రమాద బీమా గూర్చి వివరించి చెప్పగా అట్టి యొక్క పథకాన్ని కొనసాగించి, ప్రమాదంలో చనిపోయిన మత్స్యకార కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ప్రమాద బీమాపై సహకరించిన పెద్దలు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు ప్రత్యేకంగా ప్రభుత్వానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ పక్షాన కృతజ్ఞతలు తెలుపునైనది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సహకార సంఘ అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శి కి డైరెక్టర్ల నీ శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా సోడా సమ్మయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పాండవుల శ్రీనివాస్ కార్యదర్శిగా ఈర్లకొమ్మాలు డైరెక్టర్లుగా సోడా వేణు ఈర్ల రమేష్ భూమ నరసయ్య ఈర్ల రాజు లత మహేందర్ మొద్దు వీరన్న ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు ఓరంగంటి తిరుపతి, రామకృష్ణ ముదిరాజ్,ఈర్ల సారయ్య ముదిరాజ్, సోడా శ్రీధర్ ముదిరాజ్,ఈర్ల రాజు చిన్న ముదిరాజ్, తెప్ప సుమన్ ముదిరాజ్,తెప్ప పైడి,భూమ రవి ముదిరాజ్,ఏళ్ల స్వామి ముదిరాజ్,ఈర్ల పెద్ద కొమ్మలు ముదిరాజ్ ,మొద్దు కిషోర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గొడవలు వద్దు.. రాజీ మార్గమే ముద్దు!

- ములుగు కోర్టులో నేషనల్ లోక్ అదాలత్
- సెప్టెంబర్ 1వ తేదీ నుండి 12 వరకు నిర్వహణ
- సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు పిలుపు



**వెంకటాపూర్ (రామప్ప),ఆగస్టు31(జనం సాక్షి):-** వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని,గొడవలు వద్దు...రాజీ మార్గమే ముద్దు అంటూ వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన సోమవారం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు...వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.ఈ లోక్ అదాలత్ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు ములుగు లోని జే.ఎఫ్.సి.ఎం కోర్టులో కొనసాగుతుందని పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల పరిధిలోని ఎవరికైనా కేసులు ఉన్నట్లయితే కాంప్రమైజ్ చేసుకుని కోర్టుకు హాజరైతే సదురు కేసును పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ లోక్ అదాలత్‌లో యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులతోపాటు రాజీ పడదగిన కేసులను క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై చల్లా రాజు కోరారు. ఫిర్యాదుదారుడు, నిందితులు తమ తమ ఆధార్ కార్డుతో జే.ఎఫ్.సి.ఎం ములుగు కోర్టుకు రావాలని సూచించారు.పూర్తి వివరాల కోసం... ములుగు సీఐ సురేష్ ఫోన్ 8712670111 నంబర్ తోపాటు వెంకటాపూర్ ఎస్.ఐ చల్లా రాజు ఫోన్ 8712670083 నంబర్‌కి కాల్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి




**నెన్నెల, ఆగస్టు 31 (జనం సాక్షి)** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ నెన్నెల మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఖర్జిజెంగాలపేటలో కరపత్రాలు పంపిణీ చేసి మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రత్నం తిరుపతి మాట్లాడుతూ మంచిర్యాలలోని శ్రీనివాస్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ 9వ రాష్ట్ర మహాసభలకు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రైతులు, కూలీల సమస్యలు, హక్కులు, ఉపాధి, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు లచ్చవ్వ, రాజక్క, రాజేశ్వరి, శ్రీలత, మల్లయ్య, శంకర్, మధునయ్య, మాజీ ఉపసర్పంచ్ చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ సాంకేతికతతో నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన



**బయ్యారం ఆగస్ట్ 31( జనంసాక్షి)** మండలంలోని మోట్లతిమ్మాపురం గ్రామంలో సోమవారం నానో యూరియా ప్రాముఖ్యత, పంటలపై నానో యూరియాను డ్రోన్ సాంకేతికత ద్వారా పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రాజు నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, డ్రోన్ ద్వారా సమర్థవంతంగా పంటలకు పిచికారీ చేసే విధానం గురించి రైతులకు వివరించారు. డ్రోన్ సాంకేతికత ద్వారా తక్కువ సమయంలో సమానంగా పిచికారీ చేయడంతో పాటు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసారు. వ్యవసాయ సాంకేతికతపై విద్యార్థుల్లో ఆసక్తి, ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్ తరాన్ని ఆధునిక వ్యవసాయం వైపు ఆకర్షించే ఉద్దేశంతో యుపిఎస్ మోట్లతిమ్మాపురం పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను కూడా క్షేత్ర ప్రదర్శనకు ఆహ్వానించారు. విద్యార్థులు డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే విధానాన్ని ఆసక్తిగా గమనించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి. సాంబారావు, ఉప సర్పంచ్, బి. రేవతి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు,పశువైద్యాధికారి డా. ఎన్. అశోక్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు, అఖిల్,తేజశ్విని,రైతులు పాల్గొన్నారు.

## బయ్యారం పెద్ద చెరువు నీటిని విడుదల చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్




**బయ్యారం ఆగస్ట్ 31( జనంసాక్షి )** మండలంలోని రైతాంగం వరినాట్లు వేసుకుని రెండు నెలలుగా వివిధ రకాల పెట్టుబడులు పెట్టారని నీళ్లు లేక నష్టపోతున్నారని నీళ్ళు విడుదల చేసి పంటలను కాపాడాలనీ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సాగు నీటి సమస్య, స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నంబూరి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని విమర్శించారు. తమ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించిన సర్వే సందర్భంగా రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యల్ని తెలిపారన్నారు. ప్రధానంగా బయ్యారం పెద్ద చెరువు నీళ్ళు ఈ పంటకు అందించాలని, ఇప్పటికే 80 శాతం వరి వెదజల్లే పద్ధతిలో వేసారని, ఈ రెండు నెలల్లో కలుపు మందు ,ఎరువులు కోసం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి ఉన్నారని కావున ఈ పంటకు నీళ్లన్న అందించాలి లేదా ప్రభుత్వం ఎకరాకు 50 వేల నష్టపరిహారంగా నైనా రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను బయ్యారం చెరువుకు అందించి, కాలువల శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు .స్థానికంగా రోడ్లకు మరమ్మతులు చేయాలని పారిశుద్యం, డ్రైనేజీ, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా గ్రామాల్లో కోతులు కుక్కల బెడద తీవ్రంగా ఉందని నివారించాలని తెలిపారు.

**సిపిఎంపై తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు**

గ్రామాల్లోని సమస్యలపై సిపిఎం సర్వేలు చేస్తుంటే కొందరు సిపిఎం పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని సహించేది లేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుండా, కులాన్ని అడ్డు పెట్టుకొని విమర్శలు చేయడం అవగాహన రాహిత్యమని విమర్శించారు. మండల అభివృద్ధే ధ్యేయంగా సిపిఎం పని చేస్తుందని తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని గిరిదావర్ ఉపేందర్ కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండా రాజన్న, వార్డ్ మెంబర్లు కత్తి రమేష్ రాజా, వల్లాల కల్పన, అంగిరేకుల లలిత, బోడ రూపేష్, నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు, నిడికొండ చంటి, వల్లాలవెంకన్న, మంకెన తిరుపతిరావు, శ్యాం, పెంటయ్య, రాము, రవ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఎయిర్ జైలు సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.పూజ



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 31 ( జనం సాక్షి)** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కందుకూరి పూజ మామునూరు ఓపెన్ ఎయిర్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించి, ఖైదీలకు అందుతున్న ఉచిత న్యాయ సహాయ సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలు నివసించే బ్యారక్‌లు, వసతి ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి కేసుల స్థితిగతులు, న్యాయపరమైన సమస్యలు మరియు అవసరమైన న్యాయ సహాయం గురించి తెలుసుకున్నారు.అనంతరం న్యూ లైఫ్ సొసైటీ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్ సందర్శించి, అక్కడ సంరక్షణ పొందుతున్న చిన్నారులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. చిన్నారులు నివసించే గదులను సందర్శించి, వసతి, పరిశుభ్రత, భద్రత మరియు వారికి కల్పిస్తున్న ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించారు.చిన్నారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ మరియు జైలు సూపరింటెండెంట్ కళా సాగర్, జైలర్లు పూర్ణచందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి. శ్రీనివాసరావు, నీ లైఫ్ సొసైటీ నిర్వాహకురాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత యూనిఫాంల పంపిణీ



**తాడిచర్ల, ఆగస్టు 31(జనంసాక్షి)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గీత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠశాల యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాడి చర్ల సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో యూనిఫాం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి, ఎంపీడీఓ క్రాంతి కుమార్,ఎస్ ఐ 2 కళ్యాణ్, ఏపీఎం హనుమంతరావు, సీసీ వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**మల్లంపల్లి,ఆగస్టు31(జనం సాక్షి):-** మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన లో ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాకిటి రామకృష్ణారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి,జోషి,రాము, జింక వేణు హాజరైనారు.అనంతరం శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గుగులోతు లచ్చిరాంని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులు కొట్టే ఆనందం, ప్రధాన కార్యదర్శిగా పంచగిరి రాజు,సహాయ కార్యదర్శి బానోతు మోహన్, కోశాధికారి బిలావత్ దేస్య మరియు కార్యవర్గ సభ్యులుగా అజ్మీర రాజేందర్,గుగులోతు బిక్షపతి,గూగులోతు సుందర్,తోట కిరణ్ రాజ్,దాసరి రాజయ్య, మొగిల గాని రమేష్, బిలావత్ దస్రు తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కమిటీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని రాబోయే రోజుల్లో జరిగే ఏ ఎన్నికలలో అయినా కాంగ్రెస్ పార్టీని ఈ యొక్క గ్రామంలో మెజార్టీ దిశగా ఉంటాం అన్నారు.

## ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డ్

### బిల్లా యాదగిరి గ్రామ సర్పంచ్



**వేలేరు ఆగస్టు: 31 ( జనం సాక్షి )** ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు సోమవారం రోజునవేలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన స్మార్ట్( రేషన్ కార్డులు) పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి పాల్గొని మాట్లాడుతూ.. రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జర్గింది,మొత్తం వేలేరు గ్రామంలో 2152 రేషన్ కార్డులు ఇవ్వడం జర్గుతుంది,దేశంలోనే సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం,అదేవిదంగా గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల గురుంచి గ్రామ ప్రజలకు వివరించిన సర్పంచ్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ వార్డు సభ్యులు సంధ్య, ప్రవళిక, పర్విన్,చైతన్య,రణధీర్ రెడ్డి,జావిద్ పాషా, సురేష్, సునీల్ ,ప్రభుత్వ అధికారులు,పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాంధారి ఖిల్లాలో కురెన్ ఘూట్ సినిమా చిత్రీకరణ



**రామకృష్ణాపూర్, ఆగస్ట31(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లాలోని కళాకారుల ప్రతిభను రాష్ట్రమంతా తెలియజేయడానికి కురెన్ ఘూట్ సినిమాను నిర్మిస్తున్నట్లు సినిమా ప్రొడ్యూసర్ దొబ్బెడ శంకర్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట గ్రామ పంచాయితీ పరిధిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ ఆలయ సమీపంలోని జీడి కోట వద్ద సోమవారం చిత్రీకరించారు. ట్రైబల్ ఏరియాలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా సినిమాను చిత్రీకరించడం జరుగుతుందని ప్రొడ్యూసర్ శంకర్ పేర్కొన్నారు. కెఎంసి ప్రొడక్షన్ పతాకం పైన నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. చిత్ర నిర్మాణానికి సహకరిస్తున్న చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రీకరణ సన్నివేశంలో డైరెక్టర్ దుర్గం విజయ్ కుమార్, డిఓపి దుర్గం వినోద్, కో డైరెక్టర్ కంపెల శ్రీనివాస్, మ్యూజిక్ డైరెక్టర్ తిరునగరి వేణు, పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

### డిఆర్ఓ వి.రవి కుమార్.



**ములుగు,ఆగస్టు31(జనం సాక్షి):-** ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్ఓ వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ (ఐడిఓసి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ. వి.రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ సందర్భంగా డిఆర్ఓ.వి.రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు.ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంచార తెగల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు, (జనంసాక్షి)** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంచార జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనుకబడిన సంచార, విముక్త తెగల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంచార జాతుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ ఉద్యోగాలే లక్ష్యంగా ముందడుగు

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31 జనం సాక్షి** పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ , ఫారెస్ట్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ మంచిర్యాల కాలేజీ రోడ్డులోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో కీ.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ , మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభ ఉన్న ఏ ఒక్క యువకుడు, యువతి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.. పోటీ పరీక్షలకు అవసరమైన మెరుగైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన అభ్యాసం ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కలతో ముందుకు సాగుతున్న యువతకు ఈ శిక్షణ కార్యక్రమం ఒక మంచి అవకాశంగా నిలవాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య గారు, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు, సింగరేణి సంస్థ అధికారులు, ఐజూ భాస్కర్ గారు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ గారు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



**మల్లంపల్లి,ఆగస్టు31 (జనం సాక్షి):-** ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనువాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగింది.సమావేశాన్ని ప్రారంభించటానికి ముందు దివంగత నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి మౌనం పాటించి సంతాపం తెలపటం జరిగింది.సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి 6 గ్యారెంటీలు పేరుతో 420 హామీలు 13 డిక్లరేషన్ విడుదల చేసి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ 1000 రోజులు గడిచినప్పటికీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్2 తారీకు నుండి వారం రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ తరపున 100% రైతు రుణమాఫీ,మహాలక్ష్మీ పథకం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చే వరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా కోరారు.కాబట్టి ప్రతి గ్రామం నుండి ఈ వారం రోజులపాటు తెలంగాణ ఉద్యమాన్ని తలపించేల మల్లంపల్లి మండలం నుండి 300 మందికి తగ్గకుండా ప్రతి కార్యకర్త కదలి వచ్చి ప్రభుత్వం వెన్నులో వనుకు పుట్టేలా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో శ్రీనగర్ సర్పంచ్ ఆకులు మల్లేష్,మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చీదర సంతోష్,యూత్ అధ్యక్షులు మొర్రి రాజు యాదవ్,మాజీ ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్,జెన్నారపు శ్రీనివాస్,మాజీ సర్పంచులు మధ్యవేణి రాములు,బోరాల రాజేశ్వరరావు,గుగులోత్ రామల్, తిరుపతి,సీనియర్ నాయకులు బత్తోజు ద్రోణాచారి,ఎండి చోటు, రేణిగుంట్ల సురేష్,జానీ ఎండి పాషా దేవేందర్, గ్రామ కమిటీల అధ్యక్షులు సూరవ యువరాజ్,విజయ్ పాల్ రెడ్డి హరిలాల్ నరసింహ నాయక్ అనిల్ భూపాల్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు ఉప్పల రవి రాజమౌళి బిక్షపతి జన్నారపు అశోక్, భైరబోయిన బిక్షపతి,షీలా సోమన్న, అంకుశ్,నక్క సునీల్ నత్తి రమేష్ మహేందర్ అభిరామ్ ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల, ఆగస్టు 31 (జనంసాక్షి)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో అధికారులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మోటూరి శ్రీనివాస్ లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన సిద్ధి మల్లేష్ తమకు చెందిన భూమి ఇతరుల పేరిట అక్రమంగా పట్టా మార్పు జరిగిందని, ఇట్టి పట్టా రద్దు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ళకు చెందిన ఆవుల వెంకటేశం తనకు గ్రామ శివారులో ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్ తమ గ్రామపంచాయతీలో మురుగు కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులతో సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఆగస్టు 31 (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చందయ్యతో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సి. ఆర్.పి. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందించడంతో ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం తప్పకుండా పెరుగుతుందని తెలిపారు. పిల్లలు అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత విద్యాధికారులు, ఉపాధ్యాయులదే అని, త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలతో యాప్ ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మల్టీ గ్రేడ్/ మల్టీ లెవెల్ టీచింగ్ అమలు చేయాలని,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచూ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వం ఆధారంగా, తరగతుల విభజన, సీటింగ్ పొజిషన్ సక్రమంగా చేయాలని తెలిపారు. పాఠశాల సందర్శన సమయంలో విద్యార్థులతో మాట్లాడాలని, సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, సరైన టీచింగ్- లర్నింగ్ మెటీరియల్ ద్వారా ఎఫ్.ఎల్.ఎన్. శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో విద్యార్థులు సామర్థ్యాల గురించి సమీక్షించడం, తరగతుల ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. సంబంధిత కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలను తరచూ సందర్శించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని, అవసరం మేరకు వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల పఠన శక్తిని వృద్ధి చేసి నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్స్ శిరీష హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

## కుల సంఘాల జెఏసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీక కిరణ్ డిమాండ్



**మహా ముత్తారం ఆగస్టు 31 (జనం సాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నర్స్ శిరీషపై హైదరాబాద్ పహాడీ షరీఫ్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడ వద్ద దారుణంగా కొట్టి అత్యాచారం చేసి హత్య చేయడాన్ని కుల సంఘాల జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీక కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.సత్వర న్యాయం చేయాలిప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నర్సింగ్ సిబ్బందిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శిరీష రూమ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై తేలడం అత్యంత ఘోరమైన చర్య అని పేర్కొన్నారు.కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా కో కన్వీనర్ రామగిరి రాజు బాధితురాలి బట్టలు చిరిగిపోయి, ఒంటిపై తీవ్రమైన గాయాలు ఉన్నట్లు ఆమె మిత్రులు చెబుతున్నారని, దీనికి కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మహిళల భద్రతపై ఆందోళన ప్రజాసేవ చేసే నర్సులు మరియు ఉద్యోగినుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని, పని ప్రదేశాల్లోనూ మరియు వారి నివాసాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోరాటం కొనసాగిస్తాం:జస్టిస్ ఫర్ శిరీష పేరుతో బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని పీక కిరణ్ స్పష్టం చేశారు.

# గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో గూడూరు మాలల అరెస్ట్




**గూడూరు,ఆగస్టు31(జనంసాక్షి):** రోస్టర్‌ను సవరించాలని, విద్యా,ఉద్యోగ అవకాశాలలో జివో 99 వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుతో భారీగా సోమవారం గూడూరు మండలం నుండి అధిక సంఖ్యలో మాలలు తరలి వెళ్లారు.నిర్బంధాలను చేదించుకొని సెక్రటేరియట్‌ను ముట్టడించెందుకు బయలు దేరిన మాలలను గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో మాలలను అరెస్ట్ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాలలపై కక్ష సాధింపు ఎందుకని,రాష్ట్ర వ్యాప్తంగా మాలలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, రేవంత్ రెడ్డి అహంకార దోరణితో తన గొయ్యి తానే తీసుకుంటున్నాడని, రోస్టర్‌ని సవరించి, మాలలకు ఇరవై లోపు రెండు పాయింట్స్ కేటాయించాలని, జివో నంబర్ 99 రద్దు చేయాలని డిమాండ్ తో చలో సెక్రెటరీయేట్ ముట్టడిని అడ్డుకోవడం బాధాకరమని అన్నారు.అరెస్టైన వారిలో బెజ్జం రమేష్,తవ్వల జయపాల్,ముత్యం లక్ష్మీనారాయణ,బత్తుల స్వామి,దాసరి చంద్రమౌళి బత్తుల వెంకన్న,నాగెల్లి స్వామి,దామర శీను తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

## రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు, ఆగస్టు 31 ( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు మానగాని రాజు (పెప్పీ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఉద్యమకారుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ ముందుకు వచ్చి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మానగాని రాజు మృతిచెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మానగాని రాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను, పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. అనారోగ్యంతో కుటుంబానికి దూరమైన మానగాని రాజు కుటుంబానికి ప్రస్తుత పరిస్థితుల్లో కొంతైనా అండగా ఉండాలనే ఉద్దేశంతో రూ.5,000 నగదు సహాయాన్ని అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను సమాజం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి సేవలను గుర్తించి, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్శం బలరామ్, వార్డు మెంబర్ కావటి కల్పన రాజ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ మానగాని సాంబమూర్తి, ముదిరాజ్ సంఘం సభ్యులు, గౌడ సంఘం నాయకులు తాటికొండ శోభన్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మానగాని రాజు కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

# దాడులతో బీజేపీని అడ్డుకోలేరు...


## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్




**నల్లబెల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):** దాడులతో బీజేపీ పార్టీని అడ్డుకోలేరని మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని అతను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన కాంగ్రెస్ అసహన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకే దాడులు, విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీజేపీకి రాజ్యాంగం, చట్టం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉందని, తమ సంయమనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. దాడులు, బెదిరింపులు, కేసులతో బీజేపీ కార్యకర్తలను భయపెట్టలేరన్నారు. రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ముంటే ప్రజల్లోకి వచ్చి విధానాలతో పోరాడాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# జాతీయ రహదారి చీఫ్ ఇంజనీరింగ్ అధికారికి మేడిపల్లి టోల్ ప్లాజా పై ఫిర్యాదు

## రామిల్ల రాజు కాటారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు



**కాటారం ఆగస్టు 31 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మేడిపల్లి టోల్ ప్లాజా యాజమాన్యం ప్రజల నుండి వాహనాలపై టోల్ రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, టోల్ పరిధిలో మరియు సమీప ప్రాంతాల్లో ప్రయాణికులకు అవసరమైన కనీస సౌకర్యాలు, రహదారి భద్రతా ప్రమాణాలు సక్రమంగా కల్పించబడటం లేదు, ముఖ్యంగా టోల్ ప్లాజా పరిధిలోని రహదారులు అనేక చోట్ల గుంతలతో అధ్వాన్నంగా మారాయి. రాత్రి సమయంలో ఈ గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఇతర వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆందోళన స్థానిక ప్రజల్లో మరియు ప్రయాణికుల్లో ఉంది. జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ స్ట్రీట్ లైట్లు,హైమాస్ట్ లైటింగ్ సక్రమంగా వెలగకపోవడం వల్ల రాత్రివేళల్లో రహదారి చీకటిగా మారి ప్రమాదాలకు కారణమవుతోంది. టోల్ రుసుములు చెల్లిస్తున్న ప్రయాణికులకు కనీసం సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యంపై ఉంది. అలాగే టోల్ ప్లాజా సమీపంలో ప్రయాణికులు ఉపయోగించుకునేందుకు అవసరమైన పరిశుభ్రమైన తాగునీరు, పురుషులు మరియు మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, బాత్రూమ్ సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు మరియు దూర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల టోల్ ప్లాజా సమీప ప్రాంతంలో ఒక కారు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయిన సంఘటన కూడా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, అగ్నిమాపక మరియు రక్షణ చర్యల అవసరాన్ని గుర్తు చేస్తోంది. ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో టోల్ యాజమాన్యం వద్ద సరైన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాలు, రక్షణ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. అధికారులు వెంటనే స్పందించి మేడిపల్లి టోల్ ప్లాజా యాజమాన్యం సంబంధిత రహదారి నిర్వహణ సంస్థపై విచారణ కు డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటాలి.. సంరక్షించాలి



**వరంగల్ మండలం, ఆగస్టు 31 (జనం సాక్షి)** వన మహోత్సవంలో భాగంగా టీజీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ వరంగల్ తూర్పు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భట్టుపల్లి యుపిఎస్ పాఠశాల ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు మొక్కల ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, పాఠశాల పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను నాటారు. ఇరు సంస్థల విద్యార్థులు మరియు అధ్యాపకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కలను భవిష్యత్తులో సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. రాధిక , ప్రోగ్రామ్ ఆఫీసర్ మాణిక్య రేఖ మరియు కళాశాల అధ్యాపకులు చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని వారు సూచించారు.ఈ మొక్కల నాటే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ, సామాజిక బాధ్యత మరియు ప్రకృతి పట్ల ప్రేమ పెంపొందించబడింది. ఇరు సంస్థల విద్యార్థులు, అధ్యాపకుల సమిష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్.



**నిర్మల్ బ్యూరో ఆగస్టు 31,(జనంసాక్షి)** ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ సర్పంచ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా



**ధర్మసాగర్ ఆగస్టు 31 (జనం సాక్షి)** తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారాలతో ధర్మసాగర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్మార్ట్ రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ముఖ్యమైనదని ఈరోజు గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డు తీసుకొని వారు మీ రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి మీ స్మార్ట్ రేషన్ కార్డును తీసుకున్న గలరని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొంతశీ కొమరమ్మ వార్డ్ మెంబర్లు మేకల సాంబరాజు గ్రామపంచాయతీ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి



**గూడూరు,ఆగస్టు31(జనంసాక్షి).**గూడూరులో పాకాల వాగు నుంచి పైప్ లైన్ ద్వారా చందుని చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ను మంజూరు చేయాలనీ సోమవారం గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్ వేం నరేందర్ రెడ్డి స్వగృహం అర్పణపల్లి లో కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల వాగు నుండి చెందును చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని,దాని ద్వారా కోడి చెరువు, బొంబాయి కుంట,తాళ్లకుంట తండా రైతులకు చెరువుల ద్వారా గూడూరు గ్రామపంచాయతీ రైతులకు రెండు పంటలు పండేలాగా నీటిని అందించే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా గూడూరు గ్రామ రైతులకు పట్టాలు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, పట్టాలను కూడా ఇప్పించాలని కోరారు.అదేవిదంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మరియు గూడూరు గ్రామపంచాయతీకి సంబందించిన వివిధ సమస్యలను వివరించారు.ఈకార్యక్రమంలో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్,జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి,గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి,దామరవంచ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్,నాయకులు ఓర్సు రాజేందర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత





**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(జనంసాక్షి ):** జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చోట రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ లతో కలిసి రహదారి భద్రతపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సిర్పూర్ టి మండలంలోని వెంకట్రావుపేట వద్ద గల అంతర్రాష్ట్ర వంతెనపై భారీ వాహనాలు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారి భవనాల శాఖల ఆధీనంలో గల రహదారుల మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారుల శాఖ అధికారులు జిల్లాలోని జాతీయ రహదారులపై సిసి కెమెరాలు, వేగనియంత్రిక సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించాలని, రహదారులపై పశు వులు సంచరించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా తనిఖీలు చేపట్టాలని, సీట్ బెల్ట్/ హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్య, ఆసిఫాబాద్ డిఎస్పి అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు భవనాలు, జాతీయ రహదారుల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు 100 శాతం పాఠశాలలలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత.




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(జనంసాక్షి ):** విద్యార్థులు 100 శాతం ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులు 100 శాతం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాలు 627 పాఠశాలలలో అమలు చేయడం జరుగుతుందని, 1 నుండి 5 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 2వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక దశలోనే తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులపై పట్టు సాధించేలా నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వారిలో ఉన్న పఠన శక్తిని పరీక్షించి ఉపాధ్యాయులకు సూచనలు అందించాలని తెలిపారు. చాలా పాఠశాలలలో విద్యార్థుల శాతం తక్కువగా ఉంటుందని, విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనివాస్, అబిద్ అలీ, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**నేరడిగొండ ఆగస్టు31(జనంసాక్షి):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నేరడిగొండ గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.సోమవారం గ్రామంలో దోమల బెడదను నివారించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. గ్రామంలోని ప్రధాన వీధులు,మురుగు కాలువలు,నీరు నిల్వ ఉండే ప్రాంతాలు,దోమల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా మందు పిచికారీ చేయించారు.వర్షాకాలంలో దోమల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి తెలిపారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అలాగే ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.దోమల నివారణ కోసం గ్రామంలో మందు పిచికారీ చేయించడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు ఏలేటి రవీందర్ రెడ్డి,సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, తోహేద్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సంచార జాతుల అభ్యున్నతికి దృష్టి సారించాలి



**సారంగాపూర్,ఆగస్టు31(జనం సాక్షి)** సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ కి సంచార జాతుల ఓడు కుల సంఘం అధ్యక్షులు పవర్ కైలాస్ తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనతో పాటు సామాజికంగా గౌరవప్రదమైన జీవనం సాగించేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సంచార జాతుల 75వ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంచార, విముక్త జాతుల చరిత్ర, వారు ఎదుర్కొన్న సామాజిక పరిస్థితుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వివిధ కారణాలతో సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా సంచార జాతుల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. పథకాల ప్రయోజనాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి , బీసీ సంఘాల ప్రతినిధులు, సంచార జాతుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో గంట రమాదేవి సేవలు ఎనలేనివి



**నర్సంపేట ఆగస్టు 31 (జనం సాక్షి)** ఉపాధ్యాయ వృత్తిలో గంటా రమా దేవి సేవలు ఎనలేనివి అని గురిజాల సర్పంచ్ బండారి చందర్ రావు అన్నారు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న గంటా రమా దేవి పదవీ విరమణ విరమణ సన్మాన సభ మహేశ్వరం సమీపాన ఉన్న గ్రీన్ రిసార్ట్సులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల పీ ఎస్ హెచ్ ఎం పార్థ సారథి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ చందర్ రావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుమారు 38 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత రమా దేవికి దక్కుతుందని అన్నారు. సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలని గురిజాల ఉన్నత పాఠశాల హెచ్ ఎం పాల వెంకటేశ్వర్లు అన్నారు .గురిజాల మూడు ఏళ్ల పాటు పని చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాల బలోపేతానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ పదవి వివరణ కార్యక్రమానికి రమాదేవి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి భాజాపా భూపాల్ పల్లి నియోజక వర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి సత్య పాల్ రెడ్డి రమాదేవి తల్లి దండ్రులు వెంకట్ రెడ్డి విజయ లక్ష్మి వివిధ సంఘాల మండల బాధ్యులు మల్లన్న, సాంబయ్య, సర్దార్,రమేష్, వెంకటేశ్వర్ రావు సమన్వయ కర్త లక్ పతి స్టాఫ్ రజని స్రవంతి కనక స్వామి కల్పన వినోద బాయి రమాదేవి అక్క శారద గంట సాంబ రెడ్డి దీన్ దయాళ్ రెడ్డి ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి విజేందర్ రెడ్డి పున్నం వీర రెడ్డి యాదవ రెడ్డి,శ్వేత,శృతి,ఉపాధ్యాయులు దగ్గు తిరుపతి రావు కామిడి సతీష్ రెడ్డి చేనుమల్లా మల్లా రెడ్డి చాడ మల్లా రెడ్డి గట్ల రాజీ రెడ్డి సత్యనారాయణ రవ్వ రమేష్ కొమ్మిడి గోవర్ధన్ రెడ్డి బందు మిత్రులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రసంగాలు,నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## పెద్దవంగర నూతన ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న ఎండి ఆరిఫ్ హుస్సేన్

**పెద్దవంగర ఆగస్టు 31(జనం సాక్షి )** మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో వి.సురేష్ పదవి విరమణ కార్యక్రమం జరిగింది. అనంతరం సోమవారం పెద్దవంగర ఎంపీడీవోగా ఎండి ఆరిఫ్ హుస్సేన్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది..తొర్రూర్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తూ పెద్దవంగర ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారికి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జానీ, జూనియర్ అసిస్టెంట్లు సోమన్న సురేందర్ రమేష్, ఈసీ సురేష్ టెక్నికల్ అసిస్టెంట్లు యాకన్న సుమన్ అకౌంటెంట్ మహేందర్, కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి ఆలయానికి రాతి దర్వాజా బహూకరణ

### దాత భాషబోయిన సాగర్ ఆత్మకూరు మాజీ రైతు కోఆర్డినేటర్



**ఆత్మకూరు, ఆగస్టు 31(జనం సాక్షి):** ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి రాతి దర్వాజా నిర్మించారు. రాతి దర్వాజా దాత ఆత్మకూరు మాజీ రైతు కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్. తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు భాష బోయిన కొమరమ్మ -సమ్మయ్యల జ్ఞాపకార్థం బహూకరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఉప సర్పంచ్ భాష బోయిన పైడి ,భాష బోయిన స్వరూప- సాగర్, భాషా బోయిన శ్రీజ -రాజు, భాషా బోయిన సింధూజ- రమణ ,భాషా బోయిన శ్వేత -ఆర్య, భయ్యా బాబు , గుండె బోయిన రజిత- కుమార్, బగ్గి అశోక్ గుండెబోయిన రఘుపతి తదితరులు దంపతుల తో సహా పాల్గొన్నారు.

### రాపాక పల్లి గ్రామపంచాయతీలో

# స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



**ధర్మసాగర్ ఆగస్టు 31 (జనం సాక్షి)** రాపాక పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రవేశపెట్టిన స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డు గ్రామ సర్పంచ్ కందుకూరి జయేందర్ గారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇమ్మడి సురేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అడిగొప్పుల రాజేష్ జిపిఓ లోకనాథం పంచాయతీ సెక్రెటరీ మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తరలించిన సీఐ




**వరంగల్ గీసుగోండ మండలం, ఆగస్టు31,(జనం సాక్షి)** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గీసుకొండ సీఐ డి.విశ్వేశ్వర్ వెంటనే తన పోలీస్ వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. గొర్రెకుంట హోల్‌సేల్ కాంప్లెక్స్ ముందు ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. చంద్రాయపల్లికి చెందిన మారేడు ప్రభాకర్(60)లేబర్ కాలనీలో వడ్రంగి పని ముగించుకుని సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా..గీసుకొండ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఆయన సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రభాకర్ తలకు,కాళ్లకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సీఐ విశ్వేశ్వర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. తలకు తీవ్ర గాయం కావడంతో ప్రాణాపాయం ఉండే అవకాశం ఉందని భావించి ఆలస్యం చేయకుండా ప్రభాకర్‌ను పోలీస్ వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనం,దాని నడిపిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వాహనం,వ్యక్తిని గుర్తించిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## సాహితీవేత్త కొండ్లె శ్రీనివాస్‌కు ఘన సన్మానం




**ములుగు,ఆగస్టు31(జనం సాక్షి):-** జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన జెండా పై కవిరాజు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జాతీయ భావజాల వ్యాప్తికై 105 మంది కవుల కవితలతో కూడిన ఈ పుస్తక ఆవిష్కరణకు ముఖ్య వక్తగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్ మేయర్ డిప్యూటీ మేయర్ మరియు సాహిత్య పరిషత్ ప్రముఖులు, వివిధ జిల్లాలకు చెందిన కవులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంస్కార వంతమైన సమాజ నిర్మాణానికి కవులంతా భాగస్వాములు కావాలని కోరారు. తమ కవితను తమ కవితను ఈ పుస్తకానికి అందించిన జాతీయ సాహిత్య పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొండ్లె శ్రీనివాస్ ను ప్రశంసాపత్రం తో పాటు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు పుస్తకంలో అవకాశం కల్పించిన నిర్వహణ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# ముదిరాజ్ యువత చెట్లు నాటారు



**ఆత్మకూరు, ఆగస్టు 31 (జనం సాక్షి):** నీరుకుళ్ళ గ్రామంలోని పెద్ద చెరువు కట్టమీద చెట్లు నాటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. యువత చెట్లు నాటి నందుకు నీరుకుళ్ళ గ్రామ ప్రజలు యువతను కొనియాడారు. ఈ సందర్భంగా, మానగాని శంకర్,మానగాని ప్రశాంత్, మానగాని నాగరాజు,పిట్టల రాజ్ కుమార్,కావటి నాగరాజు, ఉడత శశి కుమార్,పిట్టల రాంరాజ్,మానగాని మల్లికార్జున్, మానగాని జనార్దన్, జిల్ల శ్రీకాంత్,ఉడుత మాదవ్,దుండి చిరంజీవి, పిట్టల సూరయ్య, అన్న వేనా విజేందర్,తక్కల్లా పెల్లి చిరంజీవి, దారబోయిన రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల రోజుతో ప్రజలు అవగాహన పొందాలి

### (అడవి ముత్తారం) ఏఎస్ఐ కుమారస్వామి



**మహా ముత్తారం ఆగస్టు 30 (జనం సాక్షి)** పౌరా హక్కుల రోజుతో గ్రామ ప్రజలు చట్టాల పైన అవగాహన పొంది ఉండాలని (అడివి ముత్తారం)మహా ముత్తారం ఏఎస్ఐ కుమారస్వామి అన్నారు. సోమవారం మండలంలోని స్థంభం పల్లి (పిపి)గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ జంగిడి, కీర్తన, శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శి సమ్మరాజు, జిపిఒ, రెవెన్యూ ఆర్ఐ, ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజున ఒక గ్రామంలో లేదా ఒక వాడలో సివిల్ రైట్ డే కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అంటరానితనం ఉండకూడదని, మీరు తక్కువ కులస్తులు మేము ఎక్కువ వస్తున్నాము, గుడిలోకి రానివ్వకుండా ఏమైనా మీ గ్రామంలో సంఘటనలు జరుగుతున్నాయా అని తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ పైన జరుగుతున్న సంఘటనలు జరగకుండా ఉంటే అందుకే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై అవగాహన ఉండాలని అన్నారు. చట్టాల పైన అవగాహన ఉంటే మనల్ని మనము కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్‌ను కలిసిన స్థానిక ప్రజా ప్రతినిధులు



**ఏటూరునాగారం ఆగస్టు 31(జనంసాక్షి).** ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్ ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఓకి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏటూరునాగారం మండలంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యలపై పిఓ చర్చించారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, తాటి కృష్ణ, కర్ర రవీందర్, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, పులుసం పురుషోత్తం, తురం పద్మ ధనలక్ష్మి, బాడిష నాగ రమేష్, కుమ్మరి చంద్రబాబు, కాకులమర్రి భాస్కరరావు, అరుణమ్మ, రెడ్డి ప్రమీల, ముడిగెల నరేష్, పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను గమ్యస్థానానికి చేర్చకుండా మధ్యలోనే దింపిన ఆర్టీసీ బస్సు



**నేరడిగొండ ఆగస్టు31(జనంసాక్షి):** బోథ్ నుంచి నేరడిగొండకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో టికెట్లు తీసుకున్న విద్యార్థులను నేరడిగొండకు చేరకముందే తేజాపూర్ బస్‌స్టాండ్ వద్ద దింపిన ఘటన కలకలం రేపింది. బస్సు నుంచి దిగిన అనంతరం విద్యార్థులు బస్‌స్టాండ్‌లో ఎదురుచూస్తూ, ఆందోళనగా ఉండటాన్ని అదే సమయంలో అక్కడ ఉన్న తేజాపూర్ గ్రామస్తులు బద్దం పోతారెడ్డి,ఏలేటి నవనీత్ రెడ్డి,పన్నాల పోత రెడ్డి, సింగారి క్రాంతి కుమార్, తీగల విలాస్ దుర్వ రాజు గజ్జల అశోక్ మౌలానా గమనించారు. వెంటనే విద్యార్థుల వద్దకు వెళ్లి విషయం ఏమిటని అడిగి తెలుసుకోగా, టికెట్లు తీసుకున్నప్పటికీ నేరడిగొండకు తీసుకెళ్లకుండా మధ్యలోనే తమను బస్సు నుంచి దింపేశారని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు వెంటనే స్పందించి ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడి ఘటనను వివరించారు. విద్యార్థులను మధ్యలో దింపిన బస్సు కండక్టర్, డ్రైవర్ వ్యవహారంపై ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులను ఆలస్యం చేయకుండా మరో ఆర్టీసీ బస్సులో ఎక్కించి,వారి గమ్యస్థలమైన నేరడిగొండకు సురక్షితంగా పంపించారు. పాఠశాల విద్యార్థులు కావడంతో వారి భద్రత విషయంలో ఆర్టీసీ సిబ్బంది మరింత బాధ్యతగా వ్యవహరించాలని, టికెట్లు తీసుకున్న ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చకుండా మధ్యలో దింపడం వంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వెంటనే స్పందించి వారికి అండగా నిలిచిన తేజాపూర్ గ్రామస్తులను స్థానికులు అభినందించారు.

## విద్యార్థులలో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపొందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు31(జనంసాక్షి ):** జిల్లాలోని ప్రాథమిక విద్యార్థులలో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం నైపుణ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లాలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాల అమలును పరిశీలించడంలో భాగంగా ఆసిఫాబాద్ మండలంలోని జనకాపూర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, బోధనా--అభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల ప్రగతి అంశాలు, విద్యార్థులు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సంఖ్యా పరిజ్ఞానం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన, విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న అభ్యసన కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వినూత్న బోధనా పద్ధతులు అవలంబించాలని తెలిపారు. రీడింగ్ కార్నర్, లైబ్రరీ వినియోగం, విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తన తరగతి స్థాయికి అనుగుణంగా చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడం, స్పష్టంగా రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానం, గణిత నైపుణ్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన స్థాయిలను గుర్తించి, అవసరమైన వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో- ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమ బాల, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంఛార్జ్ జీఎం అధ్యక్షతన స్ట్రక్చర్ కమిటీ సమావేశం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఇంఛార్జ్ జీఎం ఏవి రెడ్డి అధ్యక్షతన సోమవారం స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, పరిష్కరించబడిన సమస్యల వివరాలు గుర్తింపు సంఘం ప్రతినిధులకు ఇంచార్జి జీఎం వివరించారు. ప్రస్తుత సమావేశంలో ఏరియా పరిధిలోని వివిధ గనుల్లో ఉద్యోగుల సౌకర్యార్థం రెస్ట్ హాల్స్ నిర్మాణంతో పాటు మరమ్మతులు, సేఫ్ లాకర్ల ఏర్పాటు, బూట్లు, యూనిఫాంతో పాటు పని ప్రదేశాలలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన లక్ష్యంగా అవసరమైన పనిముట్లు,యంత్రాల సమీకరణ, ఉద్యోగుల నివాస ప్రాంగణాల సమీపంలో ఓపెన్ జిమ్,ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుతోపాటు ఆర్కే 8 డిస్పెన్సరీలో ఫిజియోథెరపిస్ట్ నియామకం వంటి తదితర సమస్యలను గుర్తింపుసంఘం ప్రతినిధులు ఇంచార్జి జీఎం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని ఇంఛార్జ్ జీఎం హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తోంది అని ఉద్యోగుల సౌకర్యార్థం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు సంస్థ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. ఉద్యోగులు ,కార్మిక సంఘాలు రక్షణతో కూడిన నాణ్యమైన ఉత్పత్తి ద్వారా సంస్థ అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచీ సెక్రెటరీ మోతుకూరి కొమురయ్య,ఎస్ఓటూ జీఎం కృష్ణప్రసాద్,డీజీఎంలు అనిల్ కుమార్,ఆనంద్ కుమార్,రాజన్న, మల్లయ్య, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవి కుమార్,ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీవై ఎస్ఈ భీమా,డీవై సీఎంఓ రమేష్ బాబు, ఐకే ప్రాజెక్ట్ మేనేజర్ నాగన్న,ఆర్కే 5 మేనేజర్ సుధీర్ కుమార్ ఝా,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్,సీనియర్ పీఓ ప్రశాంత్ ,ఇతర అధికారులు,గుర్తింపు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.